అచల గురుమాతాజీ సమేత అచల గురూజీ
వారి అఖండ పరిపూర్ణ ఆశీస్సులతో



అచలగురు మాతాజీ శీలం సూర్యకాంతమాంబ సమేత
అచలగురూజీ వెంకటదాసార్యులు



# సత్య దీపిక ఉదయం

తెలుగు దినపత్రిక








ప్రచురణ : అమలాపురం | సంపుటి : 01 | సంచిక : 131 | బుధవారం 18-11-2026 | ఎడిటర్: ఎస్.ఎస్ రావు | పేజీలు : 04 | వెల : 3-00


## ఇంటర్ బోర్డు రద్దు చేస్తామంటే ఊరుకోం..

### రేవంత్ లెక్కలు తప్పంటూ కవిత విమర్శలు

ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాలను అంగీకరించబోమని స్పష్టీకరణ
విద్యావ్యవస్థలో మార్పులకు ముందు అన్ని వర్గాలతో సంప్రదింపులు జరపాలని డిమాండ్
మేధావులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తల అభిప్రాయాలు తీసుకోవాలని సూచన
డ్రాప్ అవుట్లపై సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్న లెక్కల్లో తప్పులున్నాయని విమర్శ
పరిపాలనా సంస్కరణలను విద్యా సంస్కరణలుగా భావించొద్దని హితవు

8లో





## పూర్తిగా కోలుకున్న రాప్తాడు నిందితుడు హేమంత్

- కర్నూలు జీజీహెచ్‌లో నాలుగు రోజులుగా చికిత్స
- హేమంత్ ఆరోగ్య పరిస్థితి పూర్తిగా మెరుగుపడిందన్న వైద్యులు
- కార్డియాలజీ, జనరల్ సర్జరీ, ఆర్థో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స
- సాధారణ స్థితికి చేరుకున్న బీపీ, పల్స్, ఈసీజీ రిపోర్టులు

8లో

# వరుస తుఫాన్లతో దెబ్బతిన్నాం...

### •తక్షణ సాయం అందించండి
### •రాయలసీమ హార్టికల్చర్ హబ్ కు నిధులు విడుదల చేయండి
### •వైజాగ్ ఎకనమిక్ రీజియన్ అభివృద్ధికి సహకరించండి
### •కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో భేటీలో సీఎం చంద్రబాబు

- ఆర్నబ్, మురసు తుఫాన్లతో రూ.7 వేల కోట్లకు పైగా నష్టం
- చేతికందే దశలో నీటిపాలైన పంటలు.. రైతులకు తీవ్ర నష్టం
- తీర ప్రాంతాల్లో దెబ్బతిన్న మౌలిక వసతులు విద్యుత్ వ్యవస్థకు భారీ నష్టం..
- పునరుద్ధరణకు అదనపు నిధులు అవసరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి
- రాయలసీమ హార్టికల్చర్ హబ్‌కు నిధులు విడుదల చేయాలని కోరిన సీఎం
- గ్రామీణ రహదారులు, సాగునీరు, డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రాధాన్యం
- విశాఖ ఎకనమిక్ రీజియన్ అభివృద్ధికి మరింత సహకారం అందించాలని వినతి
- అమరావతి, విశాఖ, తిరుపతి ప్రాంతాల వారీగా అభివృద్ధి ప్రణాళికలు
- సీఐఐ భాగస్వామ్య సదస్సు పెట్టుబడులు, నిర్ణయాలపై చర్చ



న్యూఢిల్లీ, **సత్యదీపిక ఉదయం** రెండు భారీ తుఫాన్ల తాకిడితో పంటలు సహా వివిధ రంగాలకు భారీ నష్టం సంభవించిందని, రాష్ట్రానికి తక్షణ ఆర్థిక సాయాన్ని అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను కోరారు. తన ఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో మంగళవారం భేటీ అయ్యారు. ఈ భేటీలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఇటీవల సంభవించిన వరుస తుఫాన్లు, హార్టికల్చర్ హబ్, పూర్వోదయ నిధులు విడుదల, ప్రాంతాల వారీగా అభివృద్ధి ప్రణాళికలు వంటి అంశాలపై కేంద్రమంత్రితో చర్చించారు. అలాగే విశాఖలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సు, ఆ సదస్సు వేదికగా తీసుకున్న నిర్ణయాలపై ముఖ్యమంత్రి-కేంద్ర ఆర్థిక మంత్రి భేటీలో ప్రస్తావనకు వచ్చింది. ఈ భేటీ సందర్భంగా రాష్ట్రాన్ని ఇటీవల కాలంలో తాకిన ఆర్నబ్, మురసు తుఫాన్ల వల్ల కలిగిన నష్టం గురించి సీఎం చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రికి వివరించారు. ఈ రెండు తుఫాన్ల వల్ల ప్రాథమిక అంచనా ప్రకారమే సుమారు రూ.7 వేల కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్టు చెప్పారు. తుఫాన్ ముప్పు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను సీఎం వివరించారు. చేతికందే పంట నీటి పాలైందని ముఖ్యమంత్రి వివరించారు. ఎల్ నినో ప్రభావం ఉన్నా రైతులను గట్టెక్కించేందుకు పట్టిసీమ ద్వారా కొన్ని ప్రాంతాలకు సాగు నీరందించామని, కానీ తుఫాన్ల తాకిడితో పంటలు వేసుకున్న రైతులు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. దీంతో పాటు.. తీర ప్రాంతంలో మౌలిక వసతులు భారీ ఎత్తున దెబ్బతిన్నాయని, ముఖ్యంగా విద్యుత్ వ్యవస్థ ఎక్కువగా నష్టపోయిందని సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రికి తెలిపారు. రాష్ట్రానికి తుఫాన్ల వల్ల కలిగిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని తక్షణ ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఆర్నబ్, మురసు తుఫాన్ల వల్ల కలిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర బృందాలు రాష్ట్రంలో పర్యటించాయని... వారు కూడా వీలైనంత త్వరలో నివేదిక సమర్పిస్తాయని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని తక్షణ సాయం అందించగలిగితే కొంత మేర ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని సీఎం చంద్రబాబు వివరించారు.

**ప్రాంతాల వారీగా అభివృద్ధి ప్రణాళికలు:**

కేంద్ర ఆర్థిక మంత్రితో జరిగిన భేటీలో రాష్ట్రంలో చేపడుతోన్న అభివృద్ధి ప్రణాళికల అంశం ప్రధానంగా చర్చకు వచ్చింది. విశాఖ, అమరావతి, తిరుపతి రీజియన్ల వారీగా ఆర్థికాభివృద్ధికి ప్రణాళికలు చేపట్టినట్టు సీఎం తెలిపారు. దీంట్లో భాగంగా రాయలసీమ హార్టికల్చర్ హబ్ కు ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. హార్టికల్చర్ హబ్ లో భాగంగా వివిధ స్థాయిల్లో మౌళిక వసతుల అభివృద్ధి చేపడుతున్నామని చెప్పారు. గ్రామాలకు రోడ్ నెట్ వర్క్, ఇరిగేషన్ అభివృద్ధి పనులు, డ్రిప్ ఇరిగేషన్ వంటి మీద ఫోకస్ పెట్టామని తెలిపారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాలని ముఖ్యమంత్రి కోరారు. అలాగే విశాఖ ఎకనమిక్ రీజియన్ అభివృద్ధికి అవసరమైన నిధులను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

# అక్వాన్ తుపాన్‌పై ప్రభుత్వం అప్రమత్తం

- తీరప్రాంత జిల్లాలకు హై అలర్ట్
- నెల్లూరు--తుని మధ్య తీరం దాటే అవకాశం..
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- హోంమంత్రి అనిత




అమరావతి, **ఎసత్యదీపిక ఉదయం** బంగాళాఖాతంలో ఏర్పడిన అక్వాన్ తుపాన్ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. తుపాన్ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని హోంమంత్రి అనిత అధికారులను ఆదేశించారు. మంగళవారం విపత్తుల నిర్వహణ సంస్థ, రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. తీరప్రాంత జిల్లాల కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్లు సమన్వయంతో పనిచేస్తూ ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అధికారుల సమాచారం ప్రకారం అక్వాన్ తుపాన్ మంగళవారం సాయంత్రానికి తీవ్ర తుపానుగా, ఎల్లుండి ఉదయానికి అతి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉంది. శుక్రవారం మధ్యాహ్నం నెల్లూరు నుంచి తుని మధ్య తీరాన్ని దాటే సూచనలు ఉన్నాయని అధికారులు హోంమంత్రికి వివరించారు. తుపాన్ ప్రభావంతో గురు, శుక్రవారాల్లో కోస్తాంధ్ర జిల్లాల్లో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, కొన్ని ప్రాంతాల్లో అత్యంత భారీ వర్షాలు, మరికొన్ని చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ, గతంలో సమష్టి కృషితో రెండు తుపాన్లను సమర్థంగా ఎదుర్కొన్నామని, అదే స్ఫూర్తితో ప్రస్తుత తుపాన్‌ను కూడా ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు సిద్ధంగా ఉండాలని అన్నారు. విపత్తు సమయంలో ప్రభుత్వం ప్రజలకు పూర్తి భరోసా కల్పించాలని, క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో ఉంటూ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిం చాలని సూచించారు. రానున్న నాలుగు రోజులపాటు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి విజ్ఞప్తి చేశారు. మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ సముద్రంలో వేటకు వెళ్లరాదని స్పష్టం చేశారు. తీరప్రాంత ప్రజలు వాతావరణ పరిస్థితులను గమనిస్తూ అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా రైతాంగం వ్యవసాయ పనుల్లో ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, కోతకు సిద్ధంగా ఉన్న పంటలను వర్షాలు, ఈదురుగాలుల నుంచి కాపాడుకునేలా రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు తగిన సూచనలు అందించాలని ఆదేశించారు.

# పోటీ కాదు, సహకారమే మన భవిష్యత్తు

- -యాక్ట్ ఈస్ట్' విధానంతో ఇరుపక్షాల మధ్య బంధం మరింత బలోపేతం
- -వికసిత భారత్ 2047, ఆసియాన్ విజన్ 2045 లక్ష్యాలు కీలకం
- -ప్రస్తుత ప్రపంచానికి శాంతి, స్థిరత్వం ఎంతో అవసరం
- -ఆసియాన్ సదస్సులో ప్రధాని మోదీ




న్యూఢిల్లీ, **సత్యదీపిక ఉదయం**

భారత్ అభివృద్ధి, ఆసియాన్ దేశాల శ్రేయస్సు ఒకదానితో ఒకటి గాఢంగా ముడిపడి ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇరుపక్షాల భవిష్యత్తును పోటీతత్వం కాకుండా సహకారం నిర్దేశించాలని ఆయన పిలుపునిచ్చారు. మనీలాలో జరిగిన 23వ ఇండియా-ఆసియాన్ సదస్సులో మోదీ ప్రసంగించారు.

భారత్, ఆసియాన్ దేశాలు కలిస్తే ప్రపంచ జనాభాలో దాదాపు నాలుగో వంతు ఉంటాయని మోదీ గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో మన భవిష్యత్తును పోటీతో కాకుండా సహకారంతో తీర్చిదిద్దుకోవడం చాలా అవసరమన్నారు. రాబోయే సంవత్సరాల్లో 'వికసిత భారత్ 2047', 'ఆసియాన్ కమ్యూనిటీ విజన్ 2045' మన ఉమ్మడి ఆకాంక్షలను సాకారం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

గత కొన్నేళ్లుగా తమ 'యాక్ట్ ఈస్ట్' విధానం భారత్-ఆసియాన్ సంబంధాలకు కొత్త ఊపునిచ్చిందని మోదీ తెలిపారు. తమ భాగస్వామ్యం కేవలం సాంస్కృతిక వారసత్వానికే పరిమితం కాకుండా, డిజిటల్, రక్షణ, అంతరిక్షం వంటి కొత్త రంగాల్లోకి విస్తరిస్తోందని వివరించారు.

2014 నుంచి ప్రజా సంబంధాలను బలోపేతం చేసేం దుకు 100కు పైగా కార్యక్రమాలు చేపట్టామని, 250 క్విక్ ఇంపాక్ట్ ప్రాజెక్టులు ప్రారంభించామని, 10,000కు పైగా స్కిల్ బిల్డింగ్ స్కాలర్‌షిప్‌లు అందించామని పేర్కొన్నారు.

## ఇంటర్ బోర్డు రద్దు చేస్తామంటే ఊరుకోం..

### రేవంత్ లెక్కలు తప్పంటూ కవిత విమర్శలు



హైదరాబాద్, నవంబర్ 17: రాష్ట్రంలో ఇంటర్ బోర్డు రద్దు ప్రతిపాదనపై తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత స్పందించారు. ఒంటెత్తు పోకడలతో ఇంటర్ బోర్డును రద్దు చేస్తామంటే ఒప్పుకోమని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు (మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. ఈ విషయంపై మేధావులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులు, విద్యావేత్తలతో చర్చలు జరపాలని తెలిపారు. డ్రాప్ అవుట్స్ పేరుతో ఇంటర్ బోర్డును రద్దు చేస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్న లెక్కలు తప్పని చెప్పుకొచ్చారు. అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్‌ను ఎడ్యుకేషనల్ రిఫార్మ్స్‌గా భావించొద్దని హితవుపలికారు. ఇంటర్ బోర్డును రద్దు చేయాలన్న నిర్ణయాన్ని తాము పూర్తిగా వ్యతిరేకించటం లేదని.. కానీ ఈ మార్పు జరగాలంటే 3 నుంచి 10 ఏళ్ల సమయం ప్రాసెస్ జరగాలని తెలిపారు.రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న విద్యావిధానంలో మార్పు చేస్తున్నప్పుడు కచ్చితంగా స్టేక్ హోల్డర్స్‌తో మాట్లాడాలని కవిత అన్నారు. కానీ ఈ ప్రభుత్వం అడిగితే ఎదురుదాడి చేసే పరిస్థితిలో ఉందంటూ వ్యాఖ్యానించారు. పది తరగతి తర్వాత ఇంటర్‌కు వెళ్తున్న వారిలో 10లో ఆరుగురు మాత్రమే ఉంటున్నారని చెబుతున్నారని.. కానీ అది గవర్నమెంట్ స్కూల్లో చదివిన విద్యార్థుల లెక్కలు అయి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. పూర్తిగా ఓవరాల్‌గా చూస్తే మాత్రం డ్రాప్ అవుట్స్ లెక్క 16 శాతంగానే ఉందని చెప్పుకొచ్చారు.

గవర్నమెంట్‌లో పదో తరగతి చదివిన విద్యార్థులు కూడా ఆ తర్వాత ప్రైవేట్‌లోనో, ఇతర కోర్సుల్లోనో చేరుతున్నారని కవిత అన్నారు. నిజానికి అలా జరిగితే కూడా గవర్నమెంట్ స్కూళ్లలో చదివే విద్యార్థుల డ్రాప్ అవుట్లు ఎక్కువగా ఉంటే అది ప్రభుత్వం తప్పే అని తెలిపారు. డ్రాప్ అవుట్లకు సంబంధించి చాలా కారణాలున్నాయని.. నీతి ఆయోగ్ కూడా చాలా కారణాలు చెప్పిందన్నారు. ముఖ్యంగా డబ్బులు లేకపోవటమే మొదటి కారణమని భావిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా గ్రామాల్లో బస్సు సౌకర్యం లేని పరిస్థితి కూడా కారణమే అని చెప్పుకొచ్చారు.

డ్రాప్ అవుట్లలో ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులే ఉంటున్నారని.. ఈ పరిస్థితిని నివారించేందుకు గుజరాత్‌లో నమో లక్ష్మి అనే పథకాన్ని అమలు చేస్తున్నారని తెలంగాణ రక్షణ చీఫ్ అన్నారు. డైరెక్ట్‌గా డ్రాప్ అవుట్ అవుతున్న విద్యార్థుల ఖాతాల్లోకే ఏటా రూ.928 కోట్లు జమ చేస్తున్నారని తెలిపారు. దీని కారణంగా అక్కడ డ్రాప్ అవుట్లలో 16 శాతం తగ్గిందన్నారు. తెలంగాణలో కూడా అలాంటి పథకాన్ని అమలు చేస్తే డ్రాప్ అవుట్ల సంఖ్య తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. పది తరగతి నుంచి ఇంటర్‌కు వెళ్లే విద్యార్థుల్లో డ్రాప్ అవుట్లు ఎక్కువగా విద్యార్థినిలే ఉంటున్నారని ముఖ్యమంత్రి చెబుతున్నారని.. కానీ ఆయన లెక్కలు తప్పన్నారు. 10 నుంచి ఇంటర్‌కు వెళ్తున్న ఆడవాళ్ల సంఖ్య 77.4 శాతంగా ఉంటే మగవాళ్ల సంఖ్య 68.4 శాతంగా ఉందని తెలిపారు. అబ్బాయిలే 51 శాతం ఫెయిల్ అవుతున్నారని... గంజాయి తీసుకోవటం, చదువును నిర్లక్ష్యం చేయటం కారణంగా ఈ పరిస్థితి ఉందని కవిత పేర్కొన్నారు.

## ఇది వావివరసలు తెలిసినోడు చేసే పనేనా..?



ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన సోదరుడు, ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తనకు తండ్రి వయసున్న చంద్రబాబుకు శుభలేఖ అందిస్తే చెట్టాపట్టాల్ అంటారా..? అని ప్రశ్నించారు. ఆత్మీయ బంధాలకు అడ్డమైన సంబంధాలు అంటగడతా రా..? అని నిలదీశారు. ఇది వావివరసలు తెలిసినోడు చేసే పనేనా..? అని ఆగ్రహం వ్యక్తంచేశారు. సమాజంపట్ల విలువలు ఉన్నోడు రాసే రాతలేనా..? అని మండిపడ్డారు. మనిషై పుడితే ఆడబిడ్డ మీద వేసేవి ఇలాంటి నిందలేనా అంటూ తీవ్ర అసహనం వ్యక్తంచేశారు.

క్షి పత్రికలో తనపై రాసిన కథనాన్ని తప్పుపడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. పెళ్లి పిలుపులోనూ రాజకీయ కోణం వెదుకుతారా అని షర్మిల మండిపడ్డారు. నాడు తన పిల్లల పెళ్లిళ్లకు చంద్రబాబును వైఎస్ ఆహ్వానించారని, అంటే వైఎస్ కూడా చంద్రబాబుతో చెట్టపట్టాల్ వేసుకొని తిరిగినట్లా..? అని ప్రశ్నించారు. ఆడబిడ్డలపై నిందలు వేయడమే జగన్ పత్రిక విధానమా..? అని మండిపడ్డారు. ఇది వైసీపీ అండ్ కో నీచపు బుద్ధికి, దిగజారుడు సంస్కారానికి పరాకాష్ట అని అన్నారు.

ఇలాంటి రాతలకు సంజాయిషీ జగన్ ఇస్తారా.. సాక్షితో ఇప్పిస్తారా..? అని షర్మిల ప్రశ్నించారు. సాక్షి దినపత్రికలో రాసిన కథనం తీవ్ర అభ్యంతరకరమని విమర్శించారు. తనకు, తన కుటుంబానికి జరిగిన వ్యక్తిత్వ హననమని అభివర్ణించారు. అక్కచెల్లెమ్మల మీద అమితమైన ప్రేమ అని చెప్పే మీరు.. మీ పత్రికలో ఇలాంటి చెట్టాపట్టాల్ వార్తను ఎలా సమర్థించుకుంటారు..? అని నిలదీశారు. ఆత్మీయ బంధాలకు తప్పుడు అర్థాలు వెతుకుతున్నారంటే మీ ఆలోచనా విధానం ఎంత కలుషితమైందో అర్థమవుతోందని ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

# మోదీ సమర్థుడైన నాయకుడంటూ ట్రంప్ కితాబు

- మనీలాలో ఆసియాన్ సమావేశాల సందర్భంగా ప్రశంసలులిలి
- క్వాడ్ కూటమి విజయవంతమైన భాగస్వామ్యమన్న అమెరికా అధ్యక్షుడు
- భారత్, అమెరికా, జపాన్ మధ్య మరింత బలపడనున్న బంధంలిలి
- రేర్ ఎర్త్ ఖనిజాల ఉత్పత్తిపై మూడు దేశాల ప్రత్యేక దృష్టిలిలి
- జపాన్ ప్రధాని కూడా టఫ్ అంటూ ట్రంప్ వ్యాఖ్యలులిలి
- ఆసియా పర్యటనలో భాగంగా చైనాలోనూ ట్రంప్ పర్యటనలిలి



అమెరికా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రధాని మోదీపై ప్రశంసలు కురిపించారు. మోదీ చాలా టఫ్ అని, సమర్థుడైన నాయకుడని కితాబునిచ్చారు. ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో జరుగుతున్న 23వ ఆసియాన్ సమావేశాల్లో పాల్గొనేందుకు వెళ్లిన ట్రంప్ అక్కడ ప్రధాని మోదీపై ప్రశంసలు కురిపించారు. ఆసియాన్ సమావేశాల నేపథ్యంలో క్వాడ్ దేశాల కూటమి నేతలైన భారత ప్రధాని మోదీ, ఆస్ట్రేలియా ప్రధాని ఆంతొనీ ఆల్బనీస్, జపాన్ ప్రధాని టకాయిచీతో కలిసి ట్రంప్ మరో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారితో కలిసి ఫొటో దిగే సమయంలో మోదీ చాలా టఫ్ అని కామెంట్ చేశారు.

ఆ తరువాత జపాన్ ప్రధాని వైపు చూస్తూ ఆమె ఇంకా టఫ్ అని అన్నారు.

ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ క్వాడ్ కూటమి ప్రపంచంలో అత్యంత విజయవంతమైన భాగస్వామ్యాల్లో ఒకటని అన్నారు. క్వాడ్ కూటమి దేశాలైన భారత్, అమెరికా, జపాన్ రేర్ ఎర్త్ ఖనిజాల ఉత్పత్తిని పెంచేందుకు కృషి చేస్తున్నాయని అన్నారు. 'మాకు కావాల్సినవి మేము 10 నెలల్లో సమకూర్చుకోగలము. రేర్ ఎర్త్ ఖనిజాలను భారీ స్థాయిలో ఉత్పత్తి చేసుకుంటున్నాము. జపాన్, ఇండియా.. ఇలా మేమంతా ముందువరుసలోనే ఉన్నాము' అని అన్నారు.ప్రస్తుతం మూడు రోజుల ఆసియా పర్యటనలో ఉన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆ తరువాత చైనాలో కూడా పర్యటిస్తారు. అక్కడ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశం అవుతారు. ఈ పర్యటనలో ఉత్తరకొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్‌తో కూడా సమావేశమయ్యే అవకాశం ఉందని చెప్పారు. ఇక ఆసియాన్ సమావేశాల్లో పాల్గొనేందుకు భారత ప్రధాని మోదీ కూడా వెళ్లిన విషయం తెలిసిందే. నవంబర్ 15న ప్రారంభమైన ఆసియాన్ వార్షిక సమావేశాలు నేటితో ముగుస్తాయి.

# ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై ఢిల్లీ హైకోర్టు తీవ్ర అసహనం

- కోర్టు ధిక్కరణ కేసులో సమాధానాలు దాఖలు చేయకపోవడంపై ఆగ్రహం
- ఇకపై గడువు పొడిగించేది లేదని ధర్మాసనం స్పష్టీకరణ
- చివరిసారిగా మూడు వారాల గడువు ఇచ్చిన న్యాయస్థానం
- గడువులోగా సమాధానాలు ఇవ్వకపోతే వాదనల హక్కు కోల్పోతారని హెచ్చరిక
- మాజీ సీఎం కేజ్రీవాల్‌తో పాటు మనీష్ సిసోడియాకు కోర్టు హెచ్చరిక
- ఢిల్లీ మద్యం విధానం కేసులో ట్రయల్ కోర్టు తీర్పుపై సీబీఐ అప్పీల్
- నిందితులను నిర్దోషులుగా విడుదల చేయడాన్ని సవాలు చేసిన సీబీఐ
- జస్టిస్ స్వర్ణకాంత శర్మ విచారణ నుంచి తప్పుకోవాలని కేజ్రీవాల్ పిటిషన్
- సిసోడియా సహా పలువురు ఆప్ నేతల నుంచి అభ్యర్థనలు
- న్యాయమూర్తి తప్పుకోవాలన్న విజ్ఞప్తులను తిరస్కరించిన హైకోర్టు
- న్యాయమూర్తి ఎదుట హాజరుకాబోమంటూ నేతల లేఖలు

ఢిల్లీ, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తో పాటు పార్టీ నేతలపై ఢిల్లీ హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. కోర్టు ధిక్కరణ కేసులో ఇప్పటివరకు సమాధానాలు దాఖలు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇకపై గడువు పొడిగించేది లేదని స్పష్టం చేస్తూ.. చివరిసారిగా మూడు వారాల సమయం ఇచ్చింది. ఈలోగా సమాధానాలు సమర్పించకపోతే తమ వాదనలు వినిపించే హక్కును కోల్పోతారని హెచ్చరించింది

ఢిల్లీ మద్యం విధానం కేసులో కేజ్రీవాల్, మనీష్ సిసోడియా తదితర నిందితులను ట్రయల్ కోర్టు నిర్దోషులుగా విడుదల చేసింది. ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సీబీఐ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌ను జస్టిస్ స్వర్ణకాంత శర్మ విచారిస్తున్న సమయంలో.. కేజ్రీవాల్, సిసోడియా తదితరులు ఆమె విచారణ నుంచి తప్పుకోవాలని కోరుతూ పిటిషన్లు దాఖలు చేశారు. అయితే న్యాయమూర్తి ఆ అభ్యర్థనలను తిరస్కరించారు. దీంతో కేజ్రీవాల్, సిసోడియా తదితరులు ఆమె ఎదుట వ్యక్తిగతంగా లేదా న్యాయవాదుల ద్వారా హాజరుకాబోమని లేఖలు రాశారు. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంత శర్మపై సామాజిక మాధ్యమాల్లో చేసిన వ్యాఖ్యలు, పోస్టులు, వీడియోల నేపథ్యంలో కోర్టు ధిక్కరణ చర్యలు ప్రారంభమయ్యాయి .ఈ కోర్టు ధిక్కరణ వ్యవహారంలో అరవింద్ కేజ్రీవాల్ తో పాటు మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, ఆప్ నేతలు సౌరభ్ భరద్వాజ్, సంజయ్ సింగ్, దుర్గేశ్ పాఠక్, వినయ్ మిశ్రా, దేవేష్ విశ్వకర్మ తదితరులు ఉన్నారు. ఈ రోజు (మంగళవారం) ఈ కేసు విచారణ సందర్భంగా జస్టిస్ నవీన్ చావ్లా, జస్టిస్ అరుణ్ భరద్వాజ్‌లతో కూడిన



ధర్మాసనం ఆప్ నేతల తీరుపై అసహనం వ్యక్తం చేసింది. కేసుకు సంబంధించిన పత్రాలు అందలేదని నేతల తరఫు న్యాయవాదులు చెప్పారు. అయితే రిజిస్ట్రీ నుంచి అందిన నివేదిక ప్రకారం అవసరమైన పత్రాల పంపిణీ పూర్తయిందని ధర్మాసనం పేర్కొంది. ఈ సందర్భంగా న్యాయస్థానం.. 'మమ్మల్ని ఆటపట్టిస్తున్నారా? ఇకపై మీకు సమయం ఇవ్వబోం. ఇప్పుడే సమాధానాలు దాఖలు చేయండి. లేకపోతే ఆ హక్కును మూసివేస్తాం' అంటూ తీవ్రంగా హెచ్చరించింది.

# పూర్తిగా కోలుకున్న రాప్తాడు నిందితుడు హేమంత్

## బుధవారం ఉదయం డిశ్చార్జ్‌కు వైద్యుల నిర్ణయం..

- కోర్టు ఆదేశాల మేరకు మెరుగైన వైద్య సేవలు
- బుధవారం ఉదయం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్
- వైద్య నివేదికను న్యాయమూర్తికి సమర్పించనున్న పోలీసులు
- న్యాయస్థానానికి నివేదిక అందించిన అనంతరం తదుపరి చర్యలు
- డిశ్చార్జ్ తర్వాత హేమంత్‌ను అనంతపురానికి తరలించేందుకు ఏర్పాట్లు
- హేమంత్ ఆరోగ్య పరిస్థితిపై జీజీహెచ్ సూపరింటెండెంట్ వెల్లడి





కర్నూలు, నవంబర్ 17:

రాప్తాడు కేసులో నిందితుడిగా ఉన్న హేమంత్ ఆరోగ్య పరిస్థితి పూర్తిగా మెరుగుపడింది. గత నాలుగు రోజులుగా కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్)లో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్న అతడు ప్రస్తుతం కోలుకున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు వెల్లడించారు. కోర్టు ఆదేశాల మేరకు హేమంత్‌కు మెరుగైన వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం అతడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండటంతో బుధవారం ఉదయం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేయనున్నట్లు ప్రకటించారు.

### వైద్యుల ప్రత్యేక పర్యవేక్షణలో చికిత్స

హేమంత్‌కు కార్డియాలజీ, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్ విభాగాలకు చెందిన వైద్య నిపుణుల బృందం చికిత్స అందించింది. వివిధ విభాగాల వైద్యులు ఎప్పటికప్పుడు అతడి ఆరోగ్య పరిస్థితిని పరిశీలిస్తూ అవసరమైన వైద్య సేవలు అందించారు. చికిత్స సమయంలో బీపీ, పల్స్‌తో పాటు ఈసీజీ పరీక్షలు నిర్వహించగా నివేదికలన్నీ సాధారణ స్థాయిలో ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు.

నిందితుడు హేమంత్ ఆరోగ్యం పూర్తిగా మెరుగుపడటంతో ఇక ఆసుపత్రిలో చికిత్స కొనసాగించాల్సిన అవసరం లేదని వైద్యులు భావించారు. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం డిశ్చార్జ్ చేయాలని నిర్ణయించారు. ఈ విషయాన్ని కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు వెల్లడించారు.

### అనంతపురానికి తరలింపు

హేమంత్ డిశ్చార్జ్‌కు సంబంధించిన వైద్య నివేదికను పోలీసులు న్యాయమూర్తికి సమర్పించనున్నారు. న్యాయస్థానానికి నివేదిక అందించిన అనంతరం కోర్టు ఆదేశాలు, నిబంధనల ప్రకారం నిందితుడిని అనంతపురానికి తరలించనున్నారు.

ఈ పరిణా మంతో రాప్తాడు కేసులో తదుపరి చర్యలపై ఆసక్తి నెలకొంది.

# గోకవరంలో పదిలం కనక వరలక్ష్మి మురళి ఎన్నికల ప్రచార జోరు.

## కంబాల ఆధ్వర్యంలో షాపులు, ఇంటింటికీ వెళ్లి అభ్యర్థికి మద్దతుగా విస్తృత ప్రచారం



గోకవరం, నవంబర్ 17,(సత్య దీపికా ఉదయం వీలైకరీ ): గోకవరం గ్రామం సర్పంచ్ అభ్యర్థిని పదిలం కనక వరలక్ష్మీ మురళి ఎన్నికల ప్రచారం మంగళవారం జోరుగా సాగింది. విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని పదిలం కనక వరలక్ష్మి మురళికి మద్దతుగా భారీ స్థాయిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచార కార్యక్రమం తంటికొండ రోడ్డులోని ఆర్చ్ వద్ద ప్రారంభమై, దేవిచౌక్, జూనియర్ కళాశాల మీదుగా ప్రధాన రహదారిపై కొనసాగుతూ గ్రామ శివారులోని శివాలయం వరకు ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావుతో పాటు సర్పంచ్ అభ్యర్థిని భర్త పదిలం మురళి, పలువురు బీజేపీ జనసేన నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో విస్తృతంగా పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా ప్రధాన రహదారిలోని వ్యాపార సముదాయాలు, దుకాణాలకు వెళ్లి వ్యాపారులను, స్థానిక ప్రజలను కలుసుకున్నారు. అదేవిధంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకమవుతూ సర్పంచ్ అభ్యర్థి పదిలం కనక వరలక్ష్మి మురళికి తమ అమూల్యమైన ఓటును వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామంలోని ప్రతి వీధిలోనూ ప్రచారం నిర్వహిస్తూ అభ్యర్థికి మద్దతుగా ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామాభివృద్ధినికి కట్టుబడి, ప్రజల సమస్యలపై అవగాహన కలిగి, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే మంచి నాయకత్వాన్ని ప్రజలు ఎన్నుకోవాలని కోరారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు తదితర ప్రజా అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే నాయకత్వం అవసరవ ఎన్నారు. పదిలం కనక వరలక్ష్మి
మురళికి ప్రజలు అవకాశం కల్పించి, సర్పంచ్‌గా గెలిపిస్తే గోకవరం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, గ్రామాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తామని పేర్కొన్నారు.

## అనాథ ఆడబిడ్డలకు డీటీవో ఆపన్నహస్తం!



అయినవిల్లి, నవంబర్ 17 (సత్య దీపిక ఉదయం విలేకరి): అయినవిల్లి మండలం కె.జగన్నాధపురం గ్రామానికి చెందిన పిచ్చిక నాగ సత్యనారాయణ గత జూన్ 19న పక్షవాతంతో మృతి చెందగా, ఆయన భార్య సత్యవతి పూర్తి మానసిక దివ్యాంగురాలు కావడంతో వారి ముగ్గురు ఆడబిడ్డలు నిరాశ్రయులయ్యారు. ఈ దయనీయ పరిస్థితిపై స్పందించిన జిల్లా రవాణా శాఖ అధికారి (డీటీవో) దేవిశెట్టి శ్రీనివాసరావు, ప్రభుత్వ 'పి-4' (గ్రూ-4) పథకం కింద ఆ కుటుంబాన్ని దత్తత తీసుకుని వారికి అండగా నిలుస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఆ కుటుంబానికి మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులతో పాటు, సత్యవతి ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన మందులను అందజేశారు. కేవలం తక్షణ సాయానికే పరిమితం కాకుండా, ఆడబిడ్డల చదువు, భవిష్యత్తుకు భరోసా కల్పించేలా డీటీవో ప్రత్యేక చొరవ చూపడంతో 'మిషన్ వాత్సల్య' పథకం కింద జ్యోతిక, జ్యోత్స్నలకు ప్రభుత్వం నుండి నెలకు ఒక్కొక్కరికి రూ. 4,000 చొప్పున ఆర్థిక సాయం మంజూరైంది. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబానికి ఆర్థిక, సామాజిక భద్రత కల్పించిన డీటీవో దేవిశెట్టి శ్రీనివాసరావు మానవతా దృక్పథాన్ని గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఎంపి వైద్యుడు కోట సత్తిరాజు, గోళ్ళ ప్రకాష్, కొంకి వెంకట్రావు తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కందికుప్ప జడ్పీ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు!

### బాలల రక్షణకు పోక్సో చట్టం కవచం!
### స్పెషల్ జుడీషియల్ మేజిస్ట్రేట్ దాసరి సత్యనారాయణ!



కాట్రేనికోన, నవంబర్ 17 ( సత్య దీపిక ఉదయం విలేకరి): కందికుప్ప జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు 'సురక్షిత్ బచ్పన్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా బాలల హక్కులు మరియు పోక్సో చట్టంపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముమ్మిడివరం స్పెషల్ జుడీషియల్ మేజిస్ట్రేట్ దాసరి సత్యనారాయణ మాట్లాడుతూ, బాలబాలికల రక్షణ కోసం ప్రభుత్వం రూపొందించిన చట్టాలపై ప్రతి ఒక్కరికీ పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. భారతదేశంలో 18 సంవత్సరాల లోపు పిల్లలపై జరిగే లైంగిక వేధింపులు, దాడులు మరియు అసభ్యకర ప్రవర్తనలను అరికట్టేందుకు పోక్సో చట్టం (2012) తీసుకువచ్చారని, ఈ చట్టం కింద నమోదయ్యే కేసులలో నేర తీవ్రతను బట్టి 3 సంవత్సరాల జైలు శిక్ష నుండి మరణశిక్ష వరకు అత్యంత కఠినమైన శిక్షలు ఉంటాయని వివరించారు. విద్యార్థులు మంచి స్పర్శ (గుడ్ టచ్), చెడు స్పర్శ (బ్యాడ్ టచ్) మధ్య ఉన్న తేడాలను స్పష్టంగా గుర్తించాలని, ఎవరైనా అనుమతి లేకుండా శరీరంలోని సున్నితమైన భాగాలను తాకితే భయపడకుండా, ఆ విషయాన్ని దాచిపెట్టకుండా వెంటనే తల్లిదండ్రులకు లేదా నమ్మకమైన ఉపాధ్యాయులకు తెలియజేయాలని కోరారు. అలాగే అత్యవసర సమయాల్లో రక్షణ కోసం చైల్డ్ హెల్ప్‌లైన్ టోల్ ఫ్రీ నంబర్ 1098 సేవలను సద్వినియోగం చేసుకోవాలని, వేధింపులకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా చట్టపరంగా శిక్షిస్తామని హెచ్చరించారు. ఈ అవగాహన సదస్సులో న్యాయవాదులు గుత్తుల శ్రీనివాసరావు, ఎమ్. ఆలి హసన్, కన్నీడి వెంకటరమణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు సుమారు 250 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## తుఫాన్ల కారణంగా నష్టపోయిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

### రైతులకు భరోసా కల్పించిన జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ



నరసాపురం నవంబర్ 17 సత్య దీపిక ఉదయం విలేకరి.
ఆర్నబ్, మురసు తుఫాన్లతో పంట నష్టపోయిన రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ అన్నారు. మొగల్తూరు గ్రామంలో సమీపంలోని పంట పొలాలను ఆమె పరిశీలించారు. జాతీయ రహదారి పక్కన రైతు మసులు చేసిన ధాన్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా తుఫాన్ల కారణంగా పంట నష్టపోయిన రైతులతో మాట్లాడి, వారు పండించిన ధాన్యం కొనుగోలు ప్రక్రియపై వివరించారు.రైతులు కోత కోసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా సమీపంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైతు సేవా కేంద్రాల ద్వారా త్వరితగతిన విక్రయించాలని సూచించారు. వర్షాల కారణంగా ధాన్యం రంగు మారినా, తేమ శాతం అధికంగా ఉన్నప్పటికీ రైతులు ఆందోళన చెందవద్దని, అటువంటి ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు.రాబోయే రెండు రోజుల్లో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇప్పటికే కోత కోసిన ధాన్యాన్ని వర్షానికి తడవకుండా సురక్షిత ప్రాంతాల్లో నిల్వ చేసుకోవాలని, వీలైనంత త్వరగా రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.
రైతులు వర్షాల కారణంగా మరింత నష్టపోకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, ధాన్యం కొనుగోలుకు సంబంధించి అధికారులు రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ రహీం, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ



నర్సాపురం నవంబర్ 17 సత్యదీపిక ఉదయం విలేకరి.
నరసాపురం మండలం చినమైనవారిలంక, వేములదీవి గ్రామాలలో పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియను జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నామినేషన్ల స్వీకరణ చేపట్టాలని, అభ్యర్థులకు అవసరమైన సమాచారాన్ని అందిస్తూ పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు మరియు నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ విధులు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తుపాను, భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా జాయింట్ కలెక్టర్ వేముల దీవి గ్రామంలోని తుపాను పునరావాస కేంద్రాన్ని పరిశీలించి, అక్కడ కల్పించిన మౌలిక సదుపాయాలను తనిఖీ చేశారు. అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలను అన్ని విధాలుగా సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు తదితర సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. వరదలతో శిథిలావస్థకు చేరిన నల్లి క్లిక్ ప్రాంతాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పిస్తూ పరిశీలించారు

## నిబంధనలకు విరుద్ధంగా సన్న బియ్యం అమ్మకాలపై దర్యాప్తు చేయ్యాలి

### ---- తాసీల్దార్ కార్యాలయంలో పిర్యాదు



రాజోలు, నవంబర్ 17 సత్య దీపిక ఉదయంవిలేకరి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తక్కువ ధరలకు పంపిణీ చేస్తున్న సన్నబియ్యం అమ్మకాలపై రాజోలు మండలంలో సమగ్ర దర్యాప్తు చేయ్యాలని రాజోలు తాసీల్దార్ కార్యాలయంలో మంగళవారం రాజోలు నియోజకవర్గ దళిత సంఘాల జేఏసీ నాయకులు లిఖితపూర్వకంగా పిర్యాదు చేసారు. ఈ మేరకు నియోజకవర్గ దళిత సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం రాజోలు తాసీల్దార్ కార్యాలయం వద్ద తక్కువ ధరలకు సన్న బియ్యం అమ్మకాలను నిలిపివేసి తాటిపాకలోని ప్రయివేటు మిల్లు వద్ద అమ్మకాలు చేపట్టడంపై వచ్చిన సమాచారంతో రాజోలు ఎంఎస్వోకు, జిల్లా డిఎస్వోకు ఫోన్ ద్వారా పిర్యాదు చేసినప్పటికీ ఇంతవరకూ చర్యలు చేపట్టకపోవడంపై జిల్లా జాయింట్ కలక్టర్ దృష్టికి తీసుకెళ్లాల్సిందిగా రాజోలు తాసీల్దార్ కు లిఖితపూర్వకంగా మెమోరాండం సమర్పించినట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా సన్నబియ్యం అమ్మకాలు ప్రయివేట్ మిల్లు వద్ద జరుగుతున్న విషయములో బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్న రాజోలు మండల ఎంఎస్వో పై చర్యలు తీసుకోవాలని, రాజోలు తాసీల్దార్ కార్యాలయం వద్ద మాత్రమే సన్నబియ్యం అమ్మకాలు చేపట్టాలని ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దేవ రాజేంద్రప్రసాద్, బత్తుల మురళీకృష్ణ, చిలకపాటి శ్రీధర్, తోటే ప్రతాప్ బత్తుల రాజేష్, కాకర విశ్వనాధం తదితరులు పాల్గొన్నారు.

## గోకవరం ప్రభుత్వ హాస్పటల్ కు టీ.బి, మొబైల్ ఎక్స్ రే మిషన్ మంజూరు. డాక్టర్ రామలక్ష్మి:




గోకవరం, నవంబర్ 17, ( సత్య దీపిక ఉదయం విలేకరి):
గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ టీ.బి యూనిట్ నకు "మొబైల్ ఎక్సరే మిషన్ " శాంక్షన్ అయినట్లు టి.బి ఎస్.టి.ఎస్ శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా గోకవరం సి .హెచ్.సి.ప్రధాన వైద్యురాలు డా .రామలక్ష్మి దీనిని ప్రారంభించారు.టి .బి.ముక్త భారత్ కార్యక్రమము లో భాగంగా ఈ హ్యాండ్ హెల్డ్ ఎక్సరే మిషన్ సమీప గ్రామాలలో మరియు హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్స్ లో ఊపిరితిత్తులకు సంబంధించిన టి .బి ని నిర్ధారించుటకు ఉపయోగపడునని ఆమె తెలిపారు.మరియు దూర ప్రాంతాలలో ప్రజలకు టి బి పరీక్షకు సులభతరం గా ఉంటుందన్నారు .ఈ కార్యక్రమం లో ఇంజనీర్ తిలక్,ఎస్ .టి.ఎల్.ఎస్.అమృత,ల్యాబ్ టెక్నీషియన్ దేవి ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థిగా మద్దూకూరి పెద్దబ్బులు సతీమణి సాయిరాణి.

### గజ్జరం నుండి ప్రచారంలో ముందంజ



తాళ్లపూడి 17 నవంబర్ సత్యదీపిక ఉదయం:- తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి పోటీలో ముందుకు దూసుకుపోతున్న అభ్యర్థి మద్దూకూరి పెద్దబ్బులు సతీమణి సాయిరాణి ఒక ప్రక్క జనాధారణ, మరియు ప్రజల అండ ఉండడంతో, గతంలో ఆ కుటుంబం నుంచి సర్పంచిగా గెలిచి ఎన్నో అభివృద్ధిలు చేసిన చరిత్ర కూడా పెద్దబ్బులు కుటుంబానికి ఉంది. కనుక ఈసారి సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలందరూ ఏకమై మళ్ళీ దీవిస్తారనే ఆశతో, గ్రామ అభివృద్ధి లక్ష్యంగా త్రాగునీరు, సాగునీరు, రైతులు పట్ల సానుకూలతతో, ఎస్సి ఏరియాలలో డ్రైన్స్, రోడ్లు, అలాగే ప్రజల కష్టాలు నిరంతరం తెలుసుకొంటూ వారికి ఎన్నో సందర్భాల్లో అండదండగా నిలిచిన వ్యక్తి పెద్దబ్బులని జాననాడి కోడైకూస్తుంది. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థిగా ఇంటింటికి ప్రచారంలో భాగంగా ఓట్లను అభ్యర్థిస్తున్న మద్దూకూరి పెద్దబ్బులు, కొర్లపాటి లక్ష్మణ్ రావు దత్తుడు, గన్నిన సత్తిబాబు, మరిచర్ల శ్రీనివాస్, శేషు, గుడ్ల ప్రసాద్, మద్దిపాటి శ్రీను, కాకర్ల మనోహర్, ఆదిత్య, కుక్కల దుర్గయ్య, పెదవేగి బాలాజీ మరింతమంది గ్రామ పెద్దలు, నాయకులు, శ్రేయోభిలాషులు ఆధ్వర్యంలో ప్రచారంలో ముకుపోతున్నారు.



# వన్ మోర్ ఛాన్స్

## కాల్పుల ఘటన తర్వాత రీఎంట్రీ ఇచ్చిన టైగర్ ష్రాఫ్!

ముంబైలోని జుహులో తన కారుపై జరిగిన కాల్పుల ఘటన నుంచి తృటిలో తప్పించుకున్న బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ ఎట్టకేలకు సోషల్ మీడియాలోకి రీఎంట్రీ ఇచ్చారు. నుష్రత్ భరూచాతో కలిసి నటిస్తున్న తన కొత్త మ్యూజిక్ సింగిల్ టీజర్‌ను ఆయన అభిమానులతో పంచుకున్నారు. అయితే, ఈ పోస్ట్‌కు ఆయన పెట్టిన "వన్ మోర్ ఛాన్స్, వన్ మోర్ డాన్స్" అనే క్యాప్షన్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. అక్టోబర్ 18న జరిగిన కాల్పుల ఘటన తర్వాత, ఆయన చేసిన ఈ పోస్ట్ జీవితంపై మరో అవకాశం అనే అర్థాన్ని ఇస్తోందంటూ నెటిజన్లు చర్చించుకుంటున్నారు.

గత నెల అక్టోబర్ 18న సాయంత్రం 7 గంటల ప్రాంతంలో ఫుట్‌బాల్ ప్రాక్టీస్ ముగించుకుని కారులో వస్తున్న టైగర్ ష్రాఫ్ లక్ష్యంగా దుండగులు కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో టైగర్ ప్రాణాలతో బయటపడినప్పటికీ, ఆయన డ్రైవర్ మరియు ఒక వ్యక్తి గాయపడ్డారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న ముంబై క్రైమ్ బ్రాంచ్ పోలీసులు అత్యంత ప్రతిష్టాత్మకంగా దర్యాప్తు చేపట్టి, నవంబర్ 15 నాటికి సుమారు 14 మంది నిందితులను అరెస్ట్ చేశారు. ఈ తీవ్రమైన ఘటన తర్వాత సోషల్ మీడియాకు దూరంగా ఉన్న టైగర్ ష్రాఫ్, ఇప్పుడు తన కొత్త ప్రాజెక్ట్‌తో తిరిగి నుంచి బయటపడిన తర్వాత చేసిన ఈ పోస్ట్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.



'వేర్ ఈజ్ ది వెంకటలక్ష్మి' సినిమా షూటింగ్ సమయంలో తాను తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నానని నటి పూజిత పొన్నాడ వెల్లడించారు. బలవంతంగా నటించమంటూ తనను టార్చర్ చేశారని ఏడేళ్ల తర్వాత ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. అప్పట్లో ఇండస్ట్రీకి కొత్త కావడంతో ఎవరితోనూ ఈ విషయాన్ని చెప్పుకోలేకపోయానన్నారు. 'రంగస్థలం' షూటింగ్‌లో రామ్ చరణ్ పడిన కష్టాన్ని కూడా ఆమె గుర్తుచేసుకున్నారు. దీఎ: మ్ఘిసిష్ట్రబ =వసిసిఎ। 17 చీశీజ 2026 3:15మూవీ సాష్ట్రుతీవ: ఆ మూవీ సెట్లో టార్చర్ చూపించారు..నేను చేసిన తప్ప అదే - పూజిత పొన్నాడ! ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నంకు చెందిన పూజిత పొన్నాడ ఇంజనీరింగ్ పూర్తి చేసి టాటా కన్సల్టెన్సీ లో ఉద్యోగం చేస్తున్న సమయంలోనే.. తనకంటూ ఒక ఐడెంటిటీ క్రియేట్ చేసుకోవడానికి సినిమా రంగంలోకి అడుగు పెట్టింది. అలా తొలిసారి 2015లో 'ఉప్మా తినేసింది' అనే షార్ట్ ఫిల్మ్ తో కెరియర్ మొదలుపెట్టిన ఈమె.. 2016లో ఊపిరి చిత్రంలో గ్యాలరీ మేనేజర్ గా నటించి.. ఆ తర్వాత రంగస్థలం సినిమ ఆది పినిశెట్టి ప్రియురాలిగా పద్మ క్యారెక్ట ప్రేక్షకులను అలరించింది పూజిత. తర రాజుగాడు, బ్రాండ్ బాబు, హ్యాపీ వెడ్డిం వంటి చిత్రాలలో కీలక పాత్రలు పోషిం తొలిసారి హీరోయిన్ గా నటించిన చి వెంకటలక్ష్మి.. అదే నేను చేసిన తప్ప కూ తనకు టార్చర్ అంటే ఏంటో చూపించా దాదాపు ఏడేళ్ల తర్వాత తాను అనుభవి బయటపెట్టి అందరిని ఆశ్చర్యపరిచింది

**ఆ మూవీ సెట్లో టార్చర్ చూపించారు.. నేను చేసిన తప్ప అదే - పూజిత పొన్నాడ!**

## గంటకు వేలల్లో టికెట్ల విక్రయం.. రికార్డులు బద్దలు కొడుతున్న 'అవెంజర్స్: డూమ్స్‌డే'




మార్వెల్ సినిమాటిక్ యూనివర్స్ నుంచి రాబోతున్న మోస్ట్ అవేటెడ్ యాక్షన్ థ్రిల్లర్ 'అవెంజర్స్: డూమ్స్‌డే' సినిమా కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులు మార్వెల్ అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా విడుదలకు సరిగ్గా నెల రోజులు మాత్రమే సమయం ఉండటంతో, మేకర్స్ ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ ప్రక్రియను ప్రారంభించి బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టిస్తున్నారు. అమెరికా కంటే ఒక రోజు ముందే మన దేశంలో ఈ చిత్రం విడుదలవుతుండటం విశేషం.

భారతదేశంలో ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని డిసెంబర్ 17న అత్యంత వైభవంగా గ్రాండ్‌గా థియేటర్లలో రిలీజ్ చేయనున్నారు. అగ్రరాజ్యం అమెరికాతో పాటు ఇతర పాశ్చాత్య దేశాల కంటే మన దేశంలోనే ఈ సినిమా ఒకరోజు ముందుగా ప్రేక్షకుల ముందుకు రానుండటంతో ఇండియన్ మార్వెల్ ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ప్రముఖ ఆన్‌లైన్ టికెటింగ్ ప్లాట్‌ఫామ్స్ అయిన బుక్‌మైషో మరియు డిస్ట్రిక్ట్ యాప్‌లలో అడ్వాన్స్ బుకింగ్స్ అధికారికంగా ఓపెన్ అయ్యాయి. బుకింగ్స్ ప్రారంభమైన క్షణం నుంచే టికెట్ల విక్రయాలు ఊహించని రీతిలో జరుగుతున్నాయి. బుక్‌మైషోలో సగటున గంటకు ఏకంగా 9 వేల టికెట్లు అమ్ముడవుతూ సరికొత్త ట్రెండ్‌ను సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా మెట్రో నగరాల్లో వీకెండ్ షోల టికెట్లు నిమిషాల వ్యవధిలోనే హాట్ కేకుల్లా అమ్ముడైపోతున్నాయి.

# ముమ్మిడివరంలో ముగిసిన నామినేషన్ల పర్వం!

కాట్రేనికోన, నవంబర్ 17 (సత్య దీపిక ఉదయం విలేఖరి): డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలోని ముమ్మిడివరం మండల ంలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల దాఖలు ప్రక్రియ మంగళవారంతో ప్రశాంతంగా ముగిసింది. మండలంలోని మొత్తం 16 గ్రామ పంచాయతీల పరిధిలో ఈ నెల 15 నుండి 17వ తేదీ వరకు మూడు రోజుల పాటు సాగిన ఈ ప్రక్రియలో సర్పంచ్ పదవులకు మొత్తం 103 నామినేషన్లు, వార్డు సభ్యుల పదవులకు 326 నామినేషన్లు దాఖలయ్యాయి. తొలిరోజు 15న సర్పంచ్‌కు 3, వార్డులకు 2 నామినేషన్లు రాగా, రెండో రోజు 16న సర్పంచ్‌కు 61, వార్డులకు 187 నామినేషన్లు, చివరి రోజైన 17న సర్పంచ్‌కు 39, వార్డులకు 137 నామినేషన్లు అభ్యర్థులు దాఖలు చేశారు. మండల వ్యాప్తంగా సర్పంచ్ పదవికి అత్యధికంగా గెదేల్లంక గ్రామంలో 16 నామినేషన్లు, అత్యల్పంగా గాడిలంక గ్రామంలో 2 నామినేషన్లు నమోదయ్యాయి.

అలాగే వార్డు సభ్యుల స్థానాల్లో అత్యధికంగా అనాతవరంలో 35 నామినేషన్లు, అత్యల్పంగా గాడిలంకలో 8 నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయగా, చివరి రోజు అభ్యర్థులు తమ మద్దతుదారులతో తరలిరావడంతో మండలంలోని ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద సందడి వాతావరణం నెలకొంది.

ఈ మేరకు పూర్తి గణాంకాలతో కూడిన అధికారిక నివేదికను ముమ్మిడివరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) మరియు డిప్యూటీ ఎంపీడీఓలు మంగళవారం విడుదల చేశారు.

# దాదా వర్సెస్ కాకా..దబిడి దిబిడే!




దాదా వర్సెస్ కాకా..దబిడి దిబిడే! మెగాస్టార్ చిరంజీవి..నటసింహ బాలకృష్ణ ల మాస్ ఇమేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఇద్దరి సినిమాలు పోటా పోటీగా ఒకేసారి రిలీజ్ అయినా? గ్యాప్ తో రిలీజ్ అయిన ఆ రెండు చిత్రాల మధ్య పోలికలు మాత్రం తెరపైకి వస్తుంటాయి. అదే మాస్ డైరెక్టర్లతో పనిచేస్తే ఆ పోలిక పీక్స్ లో ఉంటుంది. తాజాగా అలాంటి సన్ని వేశమే కనిపిస్తోంది. చిరంజీవి కథానాయకుడిగా బాబి దర్శకత్వంలో -కాకా- పక్కా మాస్ కమర్శియల్ ఎంటర్ టైనర్ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇద్దరి కాంబినేషన్ లో గతంలో రిలీజ్ అయిన -వాల్తేరు వీరయ్య- తామెంత మాస్ అన్నది నిరూపించారు. - సాయి పల్లవి కెరీర్ లో తొలి 1000 కోట్లు! -కాకా- లో అంతకు మించిన మాస్ యాంగిల్ హైలైట్ కానుంది. అలాగే బాలయ్య హీరోగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో -దాదా- తెరకక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇద్దరు గతంలో మాస్ హిట్లు అందుకున్న ట్రాక్ రికార్డు ఉంది. ఈ నేపథ్యంలో -దాదా- లో మాస్ కోణం గత చిత్రాలను మించి ఉంటుందన్నది వాస్తవం. ఈ నేపథ్యంలో ఈ రెండు చిత్రాల మధ్య పోలికలకు తెరపైకి వస్తున్నాయి. ముఖ్యంగా రెండు సినిమాల్లో ఐటం సాంగ్ లు హైలైట్ అవుతున్నాయి. -దాదా-లో బాలయ్య సరసన నర్గీస్ ఫక్రీ ఐటం పాటలో కనిపించనుంది. ఐటం పాటల్లో స్పెషలిస్ట్ అయిన నర్గీస్ నే రంగంలోకి దించడంతో ఈ పాట రేంజ్ అంతకంతకు పెరుగుతుంది. ఆ పాటలో బాలయ్య స్టెప్ అందుకున్నారంటే? వేరే లెవల్లో ఉంటుంది. ఇక -దాదా- సినిమాలో రితికా సింగ్ ఐటం భామగా నటిస్తుందనే ప్రచారం జరుగుతోంది. ఈ విషయంలో మరింత క్లారిటీ రావాలి. కానీ బాబి-చిరు సినిమాలో ఐటం సాంగ్ అంటే ఆ క్రేజ్ వేరుగా ఉంటుంది. ఐటం భామని పక్కన బెడితే ఆ పాటలో మెగాస్టార్ గ్రేస్ ఎలా ఉంటుందన్నది చెప్పాల్సిన పనిలేదు. అందుకు సరైన జోడీ కుదిరితే గనుక స్వీట్ కావాలా? హాట్ కావాలా? అన్న పాట రేంజ్ లో పేలుతుంది. అలా ఈ రెండు చిత్రాల్లో ఐటం పాటలు అభిమానులకు స్పెషల్ ట్రీట్ ఇవ్వ నున్నాయి. -దాదా- చిత్రం డిసెంబర్ లోనే రిలీజ్ అవుతుంది.

PRINTED , PUBLISHED & " and OWNER By, "S.S.RAO," And PRINTED at JS PRINTRS D.NO.2/720-7/1, -URBAN COLONY,TOWN &MANDAL ATMAKUR,NANDYAL Andhra Pradesh, pin: 518422, And Published At DOOR NO: 5-642,ABBIREDDY COLONY, KAMANAGURUVU VILLAGE,AMALAPURAM MANDAL, DR.B.R.AMBEDKAR KONASEEMA DISTRICT, ANDHRA PRADESH - 533201.,"Email ID," sdudayam@gmail.com" Editor & Pro S.S.RAOR.N.I. NO : APTEL/26/A4267 MOBILE NUMBER: 9440869757, 9160541579

## కార్తీక మాసం పవిత్రతను చాటిన సూక్ష్మకళ.. శివలింగం, డమరుకం, దీపం



తూర్పుగోదావరి జిల్లా, నవంబర్ 17 (సత్య దీపిక ఉదయం): కార్తీక మాసం పవిత్రతను ప్రతిబింబించేలా తూర్పుగోదావరి జిల్లా తీపర్రు గ్రామానికి చెందిన కోడూరి నాగ రాఘవేంద్ర బాబు తన కళా నైపుణ్యాన్ని చాటుకున్నారు. సుద్దముక్కపై శివలింగం, డమరుకం, పక్కనే వెలుగుతున్న దీపం సమూనాలను అత్యంత సున్నితంగా మైక్రో ఆర్ట్ రూపంలో రూపొందించారు. కార్తీక మాస ఆధ్యాత్మిక విశిష్టతను ప్రతిబింబించేలా భక్తి భావంతో తీర్చిదిద్దిన ఈ సూక్ష్మ కళాకృతి చూపరులను ఆకట్టుకుంటోంది. అతి చిన్న సుద్దముక్కపై ఇంత అందంగా శివతత్వాన్ని ఆవిష్కరించడం ఆయన కళా ప్రతిభకు నిదర్శనంగా నిలుస్తోంది. తన కళ ద్వారా భక్తి, ఆధ్యాత్మికతను చాటిచెప్పారు.

## బాలశీ ప్రతాప్ ఆధ్వర్యంలో సర్పంచ్ అభ్యర్థి మల్లెపూడి లక్ష్మీప్రసన్న జోరుగా ప్రచారం



నర్సాపురం నవంబర్ 17 సత్యదీపిక ఉదయం విలేకరి. లక్ష్మనేశ్వరం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా మల్లీపూడి వాసు అబ్బాయి మల్లిపూడి చిన్నబాబు సతీమణి మల్లిపూడి లక్ష్మీ ప్రసన్న సర్పంచిగా పోటీ చేస్తున్న సందర్భంలో ప్రచారానికి వెంద్రవారు మెరక. దేవుని తోట. కొత్తపేట. గంట వారి మెరక. ఓటర్ల అభ్యసిస్తూ మీ అమూల్యమైన ఓటు సర్పంచ్ కి మరియు వార్డు సభ్యులకు ఓట్లు వేయాలని అభ్యసిస్తూ ఇంటింటికి ప్రతి గడపకు ప్రచారంలో హోరెత్తించారు సీనియర్ నాయకులు బాలం ప్రతాప్ పార్లమెంట్ సెక్రటరీ మరియు కూటమి నాయకులు. మల్లిపూడి వాసు. మల్లిపూడి చిన్న.పిచ్చెట్టి శీను. రామాంజనేయులు. ఆంజనేయులు. పెద్ది రాజు. తంగెళ్ల ఆంజనేయులు. నాగరాజు. ప్రచారంలో హోరెక్కించారు. బలం ప్రతాప్ ఆధ్వర్యంలో ప్రచారం లో ప్రజలందరినీ మరియు మహిళలను అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ పార్టీ విజయానికి ప్రజలంతా సహకరించాలని బాలం ప్రతాప్ కోరారు.

## భీమవరం మున్సిపల్ ఎన్నికలు టీడీపీ 3వ వార్డు రెబల్ అభ్యర్థిగా పచ్చమట్ల దేవి నామినేషన్ పోటీ



**నర్సాపురం నవంబర్ 17 (సత్య దీపిక ఉదయం విలేకరి) –.** భీమవరం మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు నుండి తెలుగుదేశం పార్టీ (టిడిపి) రెబల్ అభ్యర్థిగా శ్రీమతి పచ్చమట్ల దేవి పోటీ చేస్తున్నారు. భీమవరం నరసయ్య అగ్రహారం ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ సీని యర్ నాయకుడిగా సుదీర్ఘకాలం పాటు పనిచేసి, పార్టీ బలోపేతానికి కృషి చేసిన పచ్చమట్ల వెంకట సూర్యనారాయణ రాజు సతీమణి దేవి ఈ ఎన్నికల బరిలో నిలిచారు. పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన నాయకులకు, కార్యకర్తలకు తగిన గుర్తింపు లభించని నేపథ్యంలో, స్థానిక ప్రజలు మరియు అభిమానుల కోరిక మేరకు తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు పేర్కొన్నారు. నర సయ్య అగ్రహారం మరియు 3వ వార్డు ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని శ్రీమతి పచ్చమట్ల దేవి స్పష్టం చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 3వ వార్డు ఓటర్లందరూ తమను ఆశీర్వదించి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పచ్చమట్ల వెంకట సూర్యనారాయణ రాజు మరియు పచ్చమట్ల దేవి దంపతులు విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాధవ సైన్యం



నర్సాపురం నవంబర్ 17 (సత్యదీపిక ఉదయం విలేకరి) : నర్సాపురం నియోజకవర్గ శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు జనసేన పార్టీ పీఏసీ సభ్యులు బొమ్మిడి నాయకర్ పుట్టినరోజు సందర్భంగా మాధవ సైన్యం రాష్ట్ర బ్రాహ్మణ నాయకుడు గన్నవరపు శ్రీనివాస్. తెలుగు యువత నాయకుడు రెడ్డం శ్రీనివాస్. పులపర్తి శ్రీధర్. తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.







## రామాయణ కథ - శుద్ధపరబ్రహ్మ స్వరూప సాక్షాత్కార సాధనా సోపానములు

### శబరి కథ

శబరి పంపాతీరమందు మతంగాశ్రమంలో చిరకాలం మతంగ మహర్షిని సేవించి తపస్సాధన చేసింది. మతంగ మహర్షి రామునకు శబరి ఆశ్రమంనకు వెళ్ళవలసినదిగా చెప్పాడు. కూడా. శబరిమతంగ మునిశిష్యురాలు. "మతం గచ్ఛతి ప్రాప్నోతి ఇతి మతంగః" "మతం" అందరకు సమ్మతమైన సనాతన ధర్మమును 'గ' అంటే పొంది యుండుట. అని 'మతంగ' పదానికి అర్థము. మతమును ఆశ్రయించి యున్నది కావున శబరి మతంగముని శిష్యురాలు. భగవద్భావన సనాతన మతమును ధర్మమును ఆశ్రయించినపుడే వృద్ధి చెందుతుంది. ఈ విధంగా శబరి అనగా సనాతన ధర్మపరమయిన భగవద్భావనావృత్తిగా చెప్పుకోవాలి. శబరి పేరు శవరి అని పలకాలి. సంస్కృతములోనూ, వంగభాషలోనూ 'వ' 'బ' అక్షరములకు బేధం లేదు. ఈ విధంగా శబరి పేరును శబరిగా ఉచ్ఛరించాలి. వరే = శ్రేష్ఠని యందు అనగా సర్వశ్రేష్ఠుడైన భగవంతుని యందు, శేతే = శయనించి ఉండేది అని 'శవరి' పదానికి అర్థం చెప్పాలి. నిత్యమూ భగవంతుని సేవించే, భావించే, మనోవృత్తి శవరీవృత్తి అన్నమాట. రామా ! పంపాతీర సంభవమైన వివిధములైన వన్యఫలాలను నీకోసం సంపాదించి, నీకు సమర్పించాలని చిరకాలం నుంచి సంపాదించి ఉంచాను. ఇపుడు నీవు స్వీకరించాలి అని పలికింది. రాముడు ఆ ఫలాలను స్వీకరించాడు. ఆమె మతంగాశ్రమంలో పంపా తీరంలో చిరకాలం భక్తితో చేసిన ఉపాసనయే ఆమె సంపాదించిన వన్యఫలాలుగా అంతరార్థం చెప్పుకోవాలి. అంతేగాని తెలిసీ తెలియని కవులు తమ వాచార్థంతో శబరి ఎంగిలిపండ్లు రామునకు పెట్టింది అని వ్రాశారు. వాల్మీకి మునీంద్రులు ఎంగిలిమాట ఎక్కడా వ్రాయలేదు. ఆమె చిరకాలం నుండి పంపాతీర సంభవమైన వన్యఫలాలను నీ కోసం సంపాదించి దాచి యుంచాను అనగా అంతరార్థం ఆత్మానందం కోసం చిరకాలం నుండి భగవత్ భావనతో సంపాదించిన భగవతాశక్తిని నీ కోసం అంటే ఆనందానుభూతి కోసం సాధించి వుంచేను అని అంతరార్థం నీకు సమర్పిస్తున్నాను అని ఆమె అనడం, రాముడు దానిని స్వీకరించడమూ అంటే భగవత్ శక్తిని ఆత్మానందంలో లీనం చేయడం అనే అర్థం. ఈ మూడు కథలు అనగా (అయోముఖి కథ) తామస గుణవృత్తులను నాశనం చేసి, (కబంధవధ కథ) తదుపరి సుఖవాసనల ద్వంద్వవృత్తులను నాశనం చేసి, (శబరికథ) భగవత్ శక్తితో ఆనందాను భూతిని పొంది ముక్తి పొందాలి అనే అర్థంలో క్రమసాధనా సారాంశములుగా ఈ మూడుకథలు వాల్మీకి అంతరార్థంగా వ్రాశారు. ఈ విధంగా ప్రశాంతస్థితి సాధనలకు రామాయణం లో అరణ్య కాండకు విశిష్ట స్థానం యుంది. (అరణ్యకాండ సమాప్తం)

### కిష్కింధ కాండ

కిష్కింధ అనగా సాత్వికవృత్తులు నివసించే పట్టణం అని చెప్పుకోవచ్చు. మాయతో కలిసిన ప్పటికినీ నిస్సంగత్వంతో సంచరించే సాధకుని సాత్విక వృత్తులకు నిలయంగా కిష్కింధను చెప్పుకోవచ్చు. కిష్కింధ వానరులకు రాజధాని. వానరులు అనగా 'వన' పదానికి జలం అని అర్థం. 'వాన' అంటే జలసంబంధమైన భగవత్ శక్తి. దానిని గ్రహించువారు కావున వానరులు. అనగా సాత్విక సంబంధమైన వృత్తులు అని చెప్పుకోవాలి. సాధకుడైన రాముడు ఈ కిష్కింధకాండలో మాయావరణ లేని శుద్ధమైన జ్ఞానమార్గంతో ప్రకృతి అయిన సీత యొక్క వియోగాన్ని సాత్విక వృత్తుల సహాయంతో పోగొట్టుకుంటాడు అని అర్థం.

### వాలివధ :

కిష్కింధను వాలి తర్వాత అతని తమ్ముడు సుగ్రీవుడు పరిపాలించారు. వాలి అనగా మనసుకు చుట్టుకుని యుండే మాయ అని అర్థం. వాలి ఇంద్రుని పుత్రుడు ఇంద్రపదానికి మనస్సు అని అర్థం అని మొదటలో చెప్పుకున్నాం. కావున మనస్సు నుండి పుట్టినవాడు (అనగా మాయ నుండి) వాలి అని అర్థం చెప్పుకోవాలి. సుగ్రీవుడు అనగా విశుద్ధ తత్త్వం. దేహంలోని షట్చక్రాలలో విశుద్ధ చక్రం గ్రీవాస్థానానికి సంబంధించినది. కావున సుగ్రీవ పదం అర్థం "సు" అనగా చక్కని "గ్రీవ" అనగా కంఠస్థానం గలదిగా అనగా విశుద్ధ చక్రంగా చెప్పబడుతుంది. ఈ విశుద్ధ చక్రం ద్వారానే సాధకుడు ఆజ్ఞేయచక్రంలో ప్రవేశిస్తాడు. ఈ విధంగా బుద్ధియొక్క విశుద్ధతత్త్వం అని సుగ్రీవ పదానికి అర్థం చెప్పుకోవాలి. సుగ్రీవుడు సూర్యుని పుత్రుడు. సూర్యుడు మనః బుద్ధి వ్యాపారా లలో విశుద్ధతను ప్రబోధన చేసేవాడుగా గాయిత్రి మంత్రార్థం చెప్తున్నది. కావున సుగ్రీవ పదానికి భగవద్విజ్ఞానం చేత కలిగే విశుద్ధ తత్త్వం అని అర్థం చెప్పుకోవచ్చు. సుగ్రీవుడు వాలి చేత బాధింప బడుతుంటాడు. అనగా మాయావృత్తమై విశు ద్ధతత్త్వం యున్నదని అర్థం. అజ్ఞానం (మాయ) వాలి అయితే సుగ్రీవుడు విశుద్ధతత్త్వం మాయా విశుద్ధ తత్త్వాలు రెండూ ఒకే భగవంతుని నుండి పుట్టినవి కనుక వాలి సుగ్రీవుడు సోదరులు అని చెప్పడం జరిగింది. విశుద్ధ జ్ఞానాన్ని ఆవరించి మాయ యుంటుంది. ఆ విశుద్ధ జ్ఞానం మాయ నుండి బయటపడాలంటే గురుకృప కలగాలి. విశుద్ధజ్ఞానం అనగా సుగ్రీవుడు మాయ అనగా వాలి. గురుకృప అనగా సాధకుడైన రాముడు. రాముని సహాయంతో సుగ్రీవుడు వాలిని జయించేడు. అనగా అంతరార్థం బోధపడింది కదా ! వాలి చనిపోయాక సుగ్రీవుడు రాజయ్యాడు. అనగా మాయా ఆవరణం తొలగినంతనే విశుద్ధజ్ఞానం ఆజ్ఞాచక్రంలోనికి అంటే పూర్ణజ్ఞానంలోనికి ప్రవేశిస్తుంది. రాముడు వాలిని చెట్టు చాటు నుండి వధించేడు అనగా అర్థం మాయకు యుద్ధంలో ఎపుడూ ఎదురు పడకూడదు. ఎదురుపడితే మాయాప్రభావం ఎదుటివాని మనోబలాన్ని సగం తగ్గించేస్తుంది. మాయ భగవంతుని కూడా ఆవరించి యుంటుంది. కావుననే భగవంతుడు యోగమాయచే పరివేష్టింపబడి వుంటాడంటారు. మాయను సాధకుడు మరుగులో అనగా గురుబోధ అనే మరుగులో యుండి తొలగించుకోవాలి అనేది అంతరార్థం. (ఇంకా ఉంది)

రచన :
పరిపూర్ణబోధాచార్య గుర్రాల
మోహనరావు ఆర్యులు
అధ్యక్షులు, శ్రీ భీంపల్లి గడ్డయ్యార్య కేంద్ర
భక్తసమాజం
విశాఖపట్టణం, సెల్ : 9848482843



## దేవపాటి వెంకటేశ్వరరావుకు స్థానిక ప్రజలు మద్దత్తు



కొత్తపేట, నవంబర్ 17 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) – కూటమి ప్రభుత్వం సర్పంచ్ అభ్యర్థిని ప్రకటించడం పట్ల దేవపాటి వెంకటేశ్వర రావు అభిమాన ప్రజలు స్వచ్ఛందంగా నిన్నటినుండే సామాజిక మధ్యమాలనుండి. దేవపాటి వెంకటేశ్వర రావుకు తమ మద్దత్తు తెలిపారని. ఈ అభిమానం దృష్టిలో ఉంచుకుని కలుసుకున్న తరువాతే నిర్ణయం తీసుకుంటానన్న వెంకటేశ్వర రావు, తన గృహప్రాంగణంలో అభిమానులు ఎంతో ఉత్సాహంతో హాజరయ్యారు. ప్రధమంగా దేవ పాటి వెంకటేశ్వరరావు తన పై వున్న ఒక మాట అనుకుంటున్న మాట దేవపాటి శెట్టిబలిజ సామాజిక వర్గం కంటే కాపు సామాజిక వర్గంతో సన్నిహితంగా వుంటారు అన్న మాటలకు. సమాధానంగా వారికి గురువు స్వర్గీయ సలాది స్వామి నాయుడు అనితెలిపారు. ఈ స్థాయిలో వున్నానంటే నా గురువును మరువని నా అభిమానం. వారితో అనుభందం ఎప్పటికీ మరువను అన్నారు. తనకు అన్ని సామాజిక వర్గాల్లో అభిమానులు వున్నారని. దానికి నిదర్శనం ఈ మీటింగే సాక్షి గా చెప్పొచ్చు. నన్ను అభిమానించే ప్రజల మాటను నేను ఎప్పుడూ గౌరవిస్తానని ఈ సందర్భంగా తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో సలాది స్వామినాయుడు తనయుడు సలాది బ్రహ్మజీ, మనుమడు సలాది వెంకటేష్ హాజరు అయ్యారు. బ్రహ్మజీ మాట్లాడుతూ మేము ఏపార్టీలో వున్నా.. సర్పంచు పార్టీలకు అతీతంగా చూస్తూ మంచి వ్యక్తిని ఎన్ను కుంటే మంచి పాలన పొందగలమన్నారు. మా చిన్న తనంనుండీ చూస్తున్నాం మాట ఇస్తే తప్పని తత్వం స్వర్గీయ సలాది స్వామి నాయుడు అదే రీతిగా దేవపాటి వెంకటేశ్వరరావు వ్యక్తిత్వం గురించి తెలిపారు. ముస్లిం సామాజిక వర్గం నుండి, ఎస్. సి. సామాజిక వర్గంనుండి, బి. సి. సామజికవర్గంనుండి, స్వాతహాగా వచ్చి ప్రోత్సాహించడం ఎంతో తృప్తినిచ్చాయాన్నారు.చాలా ఆనందంగా, కరతాల ద్వానులు తో దేవపాటిని స్వాగతించారు. ఈ సందర్భంగా ఒకరు సర్పంచ్ టికట్ శాసనసభ్యులు ఇస్తానని ఇవ్వకపోవడం బాధాకరం అన్న విషయాన్ని. దేవపాటి వెంకటేస్వరరావు ఖండించారు. ఎం. ఎల్. ఏ. గారు ఇస్తానని హామీ ఇవ్వలేదు. కొన్నేళ్ల ముందు ఎం. పి. పి. ఎన్నికలకు అవకాశం ఇచ్చారు, ఆ సమయంలో నేనే సంసిద్దున్ని కాలేక పోయానని. ఎం. ఎల్. ఏ. తనపై అభిమానం చూపించడంలో ప్రధమంగా ఉంటారని. గుర్తు చేసారు. తన కుటుంభం పూర్తి మద్దత్తు ఉందని,ప్రజల ఉత్సాహం, ప్రజాభలం అనుసరించి చేస్తానని తెలియజేసారు.

## రాజోలు సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ఏడుకొండలు



రాజోలు, నవంబర్ 17 ( సత్య దీపిక ఉదయం విలేకరి ) : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా రాజోలు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా సోమవారం రాజోలు పంచాయతీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసినట్లు ప్రముఖ సామాజిక కార్యకర్త మట్టా ఏడుకొండలు మంగళవారం తెలియచేసారు. ఈ మేరకు వివరాల్లోకి వెళ్ళితే రాజోలు సర్పంచ్ జనరల్ అవ్వడంతో సర్పంచ్ పదవికి మట్టా ఏడుకొండలు పోటీపడుతున్నారు. మట్టా ఏడుకొండలు సతీమణి కృష్ణకుమారి గతంలో రాజోలు ఎంపీటీసీగా సర్పంచ్ గా రాజోలు గ్రామానికి అందించిన విశేష సేవలుకు గాను అన్ని వర్గాలు ప్రజల్లో నున్న మంచి గుర్తింపు మట్టా ఏడుకొండలకు కలిసొచ్చే అంశాలుగా చెప్పవచ్చు. రాజోలు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే వ్యక్తిగా, వివాదరహితుడిగా మట్టా ఏడుకొండలకు ప్రజల్లో చెప్పుకో దగిన పేరు ఉండటం కూడా ఏడుకొండలకు కలసి వస్తుందని సర్వత్ర అభిప్రాయాలు వెల్లడౌతున్నాయి. చూద్దాం..! రాజోలు ఓటర్లు ఎవ్వరికీ పగ్గాలు అప్పచెబుతారో కాలమే నిర్ణయిస్తుంది..!!

## అధికారం వెంటే అభివృద్ధి... అభివృద్ధి వెంటే మేము...

### కూటమి సర్పంచ్ అభ్యర్థిగా మాజీ ఎంపీపీ ప్రసాద్ నామినేషన్ కు కదిలిన కడియం



కడియం, నవంబర్17 (సత్య దీపిక ఉదయం స్టాఫ్ రిపోర్టర్): మండల కేంద్రమయిన కడియం లో గ్రామ పంచాయతీ రాజకీయంలో ఓటర్లు అభివృద్ధి వెంటే అడుగులు వేస్తున్నారు. గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మాజీ ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్ మంగళవారం భారీ జనసందోహం మధ్య నామినేషన్ దాఖలు చేశారు.తన ప్యానెల్ 16 మంది వార్డు అభ్యర్థులతో గ్రామంలో ఊరేగి నామినేషన్ కేంద్రం లో ఒకే సారి నామినేషన్ పత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా కడియం ఓటర్ల లో అనూహ్య స్పందన కనిపించింది. అధికారం వెంటే అభివృద్ధి ఉంటుందని, తామంతా గ్రామాభివృద్ధి కే ఓటేస్తామంటూ ఊహించని సంఖ్యలో కడియం గ్రామస్తులు ప్రసాద్ అడుగులో అడుగేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఎంపీపీగా ప్రసాద్ కడియం మండల అభివృద్ధి కి విశేషంగా పాటుపడ్డారు. ప్రధాన సమస్యల పై దృష్టి సారించి బొబ్బిలి బ్రిడ్జి రోడ్డు విస్తరణ,నూతన సబ్‌స్టేషన్ ఏర్పాటు, సి సీ రహదారులు, డ్రెయిన్లు మౌలిక వసతుల కల్పనలో సఫలీకృతులయ్యారు. వైసీపీ అధికారం లో ఉండగా ప్రత్యేక అధికారుల పాలన విధించి అభివృద్ధి పనులకు తీర్మానాలు ఇవ్వకుండా అడ్డుకొనేవారు.కూటమి పగ్గాలు చేపట్టాక తగ్గేదెలే అంటూ గ్రామాభివృద్ధిలో ప్రసాద్ తన కృషిని చాటారు. సర్పంచ్ గా మరో మారు గెలిచి గ్రామాభివృద్ధిని పరిపూర్ణం చేస్తానని ప్రసాద్ చెబుతున్నారు.కడియం ఓటర్లు కూడా ఆ దిశగానే నిర్ణయం తీసుకుంటున్నట్లు కనిపించింది .ప్రసాద్ నామినేషన్ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు.ప్రసాద్ గెలుపు కడియం గ్రామాభివృద్ధి కి మలుపు అని బుజువుచేశారు..నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతానికి కృషి చేసిన టీడీపీ,జనసేన, బిజెపి నాయకులకు,కార్యకర్తలకు, పార్టీ రహితంగా తరలి వచ్చిన అభిమానులకు, ఆత్మీయులకు, రైతులకు, శ్రామికులకు ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

## మలకపల్లిలో కేశవ్ ఎన్నికల ప్రచారం



తాళ్లపూడి నవంబర్ 17 (సత్య దీపిక ఉదయం విలేకరి) :– తాళ్ల పూడి మలకపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా కుంటముక్కల కేసవ్ నారాయణ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. నామినేషన్ వేసేందుకు అభిమానులతో కలిసి హట్ట హాసంగా బయలుదేరి నామినేషన్ అనంతరం ప్రచారానికి వెళ్లారు. గ్రామ అభివృద్ధి ద్యేయ్యంగా, పేదల పక్షాన మలకపల్లి ఎన్నికలలో నిలబడినట్లు కేశవ్ పేర్కొన్నారు.

# వారం రోజుల్లోనే భారీ చోరీ కేసు ఛేదన

## వేలిముద్రల ఆధారంగా నిందితుడి గుర్తింపు.. ఇద్దరి అరెస్టు

## 10 లక్షల నగదు, వెండి కడ్డీలు, గంజాయి స్వాధీనం



కాకినాడ, నవంబరు 17 (సత్య దీపిక ఉదయం విలేకరి): కాకినాడ గోల్డ్ మార్కెట్ వీధిలోని బంగారం, వెండి ఆభరణాలను కరిగించే దుకాణంలో జరిగిన భారీ చోరీ కేసును జిల్లా పోలీసులు వారం రోజుల్లోనే ఛేదించారు. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, వారి నుంచి రూ.10 లక్షల నగదు, వెండి కడ్డీలు, 1.6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి వివరాలను మంగళవారం కాకినాడలోని డిఎస్పీ కార్యాలయంలో అదనపు ఎస్పి ఎం కిషోర్ కుమార్ డిఎస్పితో కలిసి వివరాలను వెల్లడించారు.

వేలిముద్రల ఆధారంగా నిందితుడి గుర్తింపు – గోల్డ్ మార్కెట్ వీధిలోని ఓ దుకాణంలోకి గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి రూ.10 లక్షల నగదుతో పాటు మూడు కిలోల వెండి కడ్డీలను అపహరించారు. దీనిపై కాకినాడ మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ప్రత్యేక దృష్టి సారించి, నిందితులను త్వరితగతిన అరెస్టు చేయాలని ఆదేశించారు. సబ్ డివిజనల్ పోలీస్ అధికారి ఎన్ఎస్‌వీకే దుర్గారావు పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. నేరస్థలంలో లభించిన వేలిముద్రలను సేకరించి, సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో విశ్లేషించారు. ఈ క్రమంలో నవంబరు 17న నిందితుడిని గుర్తించారు. మూడో పట్టణ సీఐ కేవీఎస్ సత్యనారాయణ సిబ్బందితో కలిసి సూర్యనారాయణపురంలోని అతడి నివాసం వద్ద బీర దుర్గా వెంకటేష్‌ను అరెస్టు చేశారు. అతడి వద్ద గంజాయి లభించడంతో విచారించగా, కాకర లోవరాజు అనే వ్యక్తి గంజాయిని తీసుకొచ్చి తన వద్ద ఉంచినట్లు వెల్లడించాడు. దీంతో లోవరాజును కూడా పోలీసులు అరెస్టు చేశారు.

21, 28 చోరీ కేసుల్లో నిందితులుగా గుర్తింపు – విచారణలో నిందితులిద్దరూ చెడు వ్యసనాలకు బానిసలై దొంగతనాలకు పాల్పడుతున్నట్లు వెల్లడైంది. ఏ-1 బీర దుర్గా వెంకటేష్‌పై వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో సుమారు 21 దొంగతనం కేసులు, ఏ-2 కాకర లోవరాజుపై సుమారు 28 దొంగతనం కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఏ-1 దొంగతనాలకు పాల్పడి వచ్చిన సొమ్ములో కొంత వాటాను ఏ-2కు ఇచ్చేవాడని, తాను పోలీసులకు పట్టుబడితే బెయిల్‌పై బయటకు వచ్చేందుకు సహకరించాలని కోరేవాడని విచారణలో తేలింది. ప్రస్తుత చోరీ అనంతరం కూడా బెయిల్ అవసరాల కోసం ఏ-2 వద్ద కొంత నగదు ఉంచినట్లు వెల్లడైంది. ఇప్పటికే పలు దొంగతనం కేసుల్లో నిందితులుగా ఉండటంతో పోలీసుల నిఘా నుంచి తప్పించుకునేందుకు ఇకపై దొంగతనాలు చేయకుండా గంజాయి విక్రయించాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో ఏ-2 లోవరాజు కొన్ని రోజుల క్రితం చింతపల్లికి వెళ్లి గుర్తుతెలియని వ్యక్తి వద్ద గంజాయిని కొనుగోలు చేసి కాకినాడకు తీసుకొచ్చాడు. కొంత గంజాయిని విక్రయించి, మిగిలిన దానిని ఏ-1 వద్ద ఉంచి ఇద్దరూ కలిసి విక్రయించేందుకు ప్రయత్నించినట్లు విచారణలో వెల్లడైంది. ప్రస్తుత చోరీతో పాటు కడియం గ్రామంలోని ఓ వైన్ షాపు, నడకుదురు గ్రామంలోని ఓ ఇల్లు, కాకినాడ మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద మార్కెట్ ప్రాంతంలోనూ ఏ-1 దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.

చోరీ సొత్తు స్వాధీనం – నిందితుల నుంచి వివిధ కేసులకు సంబంధించి రూ.10 లక్షల నగదు, తొమ్మిది వెండి కడ్డీలు, 1.6 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు మరో చోరీ కేసులో పది ఉన్ని స్వెట్టర్లు, ఇంకో కేసులో రూ.15 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

పోలీసు బృందానికి ఎస్పీ అభినందనలు – శాస్త్రీయ పద్ధతుల్లో వేలిముద్రల ఆధారంగా దర్యాప్తు చేపట్టి వారం రోజుల్లోనే భారీ చోరీ కేసును ఛేదించడంతో పాటు నిందితులను అరెస్టు చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్న పోలీసు బృందాన్ని జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ అభినందించారు. ఈ కేసు దర్యాప్తులో మూడో పట్టణ సీఐ కేవీఎస్ సత్యనారాయణ, క్రైమ్ ఇన్‌స్పెక్టర్ పీవీ త్రినాథ్, క్రైమ్ ఏఎస్ఐలు ఐ శ్రీనివాస్, గోవిందు, హెడ్ కానిస్టేబుల్ సతీష్, క్రైమ్ హెడ్ కానిస్టేబుల్ వర్మ, కానిస్టేబుల్ బి శ్రీనివాస్, క్రైమ్ కానిస్టేబుల్ బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీనేశ్వరం సర్పంచ్ అభ్యర్థి పరస లక్ష్మీ దుర్గ మురళి గెలుపు కోసం గడపగడపకు ప్రచారం



నర్సాపురం, నవంబర్ 17 (సత్య దీపిక ఉదయం విలేకరి): లక్ష్మీనేశ్వరం గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న పరస లక్ష్మీ దుర్గ మురళి గెలుపు కోసం గ్రామంలో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. గ్రామ పెద్దలు వెంకటస్వామి, పరస శ్రీను ఆధ్వర్యంలో, వారి చిన్న కోడలు పరస లక్ష్మీ దుర్గ మురళి విజయాన్ని కాంక్షిస్తూ స్థానిక మహిళలు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొంటున్నారు. చాగంటి వారి మెరక గ్రామంలోని ప్రతి ఇంటికి, ప్రతి గడపగడపకు తిరుగుతూ ఓటర్లను కలుస్తూ అభ్యర్థి తరఫున ఓట్లు అభ్యర్థిస్తున్నారు. గ్రామ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన మరియు ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తాము ముందుకు వస్తున్నామని వారు ఓటర్లకు వివరిస్తున్నారు. ఈ సందర్భంగా నాయకులు మరియు మహిళా కార్యకర్తలు మాట్లాడుతూ, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేసే పరస లక్ష్మీ దుర్గ మురళి కి మీ అమూల్యమైన ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో అఖండ విజయాన్ని అందించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, మహిళలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన రేగులగడ్డ కృష్ణమూర్తి



**నరసాపురం, నవంబర్ 17 (సత్య దీపిక ఉదయం విలేకరి) –** నరసా పురం పట్టణంలో జనసేన కార్యాలయంలో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎక్స్ టెలికం సూపర్వైజర్. రాష్ట్ర ఎస్సీ సెల్ విభాగ ప్రధాన కార్యదర్శి . రేగుల గడ్డ కృష్ణమూర్తి పూల బొకేతో శాలువాతో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్‌ను ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా రేగుల గడ్డ కృష్ణమూర్తి మాట్లాడుతూ నరసాపురం చరిత్రలోనే అంబేద్కర్ విగ్రహానికి తన సొంత ఖర్చులతో విగ్రహం ఏర్పాటు చేస్తున్నందున ఎస్సీ ఎస్టీలు తరఫున అంబేద్కర్ యువజన సంఘం తరఫున ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ కు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో బండెల రవీంద్ర పలువురు ఎస్సీ ఎస్టీ నాయకులు పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్ మండల కృష్ణస్వామి నాయుడు ఎమ్మెల్యే బొమ్మిడికి చిరు సత్కారం

నరసాపురం సెంటర్లో ఉన్న పళ్ళవత్తక సంఘ నాయకులు మరియు మాజీ కౌన్సిలర్ మండల కృష్ణస్వామి నాయుడు తెలుగుదేశం పార్టీ టౌన్ ఉపాధ్యక్షుడు గునిశెట్టి సత్యనారాయణ ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ కలిశారు మంగళవారం ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా శాలువాతో సత్కరించి చిరు జ్ఞాపిక అందజేశారు మాజీ కౌన్సిలర్ మండల కృష్ణస్వామి నాయుడు మాట్లాడుతూ నరసాపురంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా 50,000 మెజార్టీతో విజయం సాధించిన బొమ్మిడి నాయకర్ కు అభినందనలు కృతజ్ఞతలు తెలిపిన మార్కెట్ వర్తకులు



# పాఠశాలలో రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు జక్కంపూడి కిరణ్ ఆకస్మిక తనిఖీ



అమలాపురం, నవంబర్ 17 (సత్య దీపిక ఉదయం విలేఖరి) : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ర్థులకు అందించాల్సిన చిక్కీల పంపిణీ నిలిచిపోయినట్లు రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు జక్కంపూడి కిరణ్ దృష్టికి వచ్చింది. అంబాజీపేట పుల్లేటికురు జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించేందుకు ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నేరుగా మాట్లాడి భోజన నాణ్యత, ఆహార సదుపాయాల గురించి వివరాలు తెలుసుకున్నారు. వంట సిబ్బందికి పరిశుభ్రత, నాణ్యమైన ఆహారంపై పలు సూచనలు చేశారు. ఈ క్రమంలో విద్యార్థులు గత 20 రోజులుగా తమకు చిక్కీలు అందడం లేదని తెలిపారు. ఉపాధ్యాయులను దీనిపై వివరణ కోరగా, చిక్కీల స్టాక్ తమకు కూడా సరఫరా కాలేదని వెల్లడించారు. దీనిపై స్పందించిన జక్కంపూడి కిరణ్ వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ)కు ఫోన్ చేసి జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో చిక్కీల సరఫరా ఎందుకు నిలిచిపోయిందని ప్రశ్నించారు. జిల్లాలోని అన్ని పాఠశాలలకు తక్షణమే చిక్కీలు సరఫరా చేసి, ప్రతి విద్యార్థికీ అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు అందించాల్సిన పౌష్టికాహారంలో ఎలాంటి అంతరాయం ఉండకూడదని, ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం వహించకూడదని జక్కంపూడి కిరణ్ స్పష్టం చేశారు.




# సాహితీ ఉదయం

## హృదయ స్పందనకు అక్షరరూపం కవిత్వం

కవిత్వం అంటే కేవలం అక్షరాల అల్లిక కాదు... అందమైన పదాల పొందిక అంతకన్నా కాదు. అది ఓ హృదయపు అంతరంగ ఆవిష్కరణ! ఓ మనసు మరో మనసుతో చేసే మౌన సంభాషణ! అనుభవాల అగ్నిలో పుట్టి, అనుభూతుల అమృతంలో తడిసి, ఆలోచనల అక్షరరూపంగా ఆవిర్భవించేదే అసలైన కవిత్వం.

కవి కలం కదిలిందంటే కేవలం కాగితంపై అక్షరాలు కదిలినట్లు కాదు... ఒక హృదయం స్పందించినట్లు! ఒక ఆవేదన గొంతు విప్పినట్లు! ఒక అన్యాయం ప్రశ్నించబడినట్లు! ఒక సమాజం ఆత్మపరిశీలన చేసుకున్నట్లు!

కవిత్వానికి కన్నీటిని కరిగించే కరుణ ఉండాలి. కష్టాలను ఎదిరించే ధైర్యం ఉండాలి. అన్యాయాన్ని నిలదీసే ఆవేశం ఉండాలి. మనుషుల మధ్య మమతలను పెంచే మాధుర్యం ఉండాలి. కేవలం వినసొంపైన పదాలతో పాఠకుడిని మెప్పించడం కాదు... అతని మనసును తాకి, ఆలోచనను రేకెత్తించి, ఆచరణ వైపు నడిపించగలిగినప్పుడే కవిత్వం తన పరమార్థాన్ని చేరుకుంటుంది.

కవి సమాజానికి కేవలం అక్షర సృష్టికర్త మాత్రమే కాదు... అతడు సమాజపు స్పందనలను వినిపించే స్వరం. బాధితుల బాష్పాలకు భాష్యం చెప్పే హృదయం. మూగవేదనలకు మాటలు నేర్పే మనిషి. కాలం విసిరే ప్రశ్నలకు తన కలంతో సమాధానాలు వెతికే అక్షర యోధుడు.

మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకున్నా, కవిత్వం తన మూలమైన మానవీయ విలువలను మరచిపోకూడదు. కులమతాలకు అతీతంగా మనుషులను కలపాలి. ద్వేషాల స్థానంలో ప్రేమను, అసహనాల స్థానంలో సహనాన్ని, స్వార్థం స్థానంలో సేవాభావాన్ని నింపాలి.

ఎందుకంటే... కవిత్వం కాలక్షేపం కోసం చదివే అక్షర సమూహం కాదు. అది జీవితాన్ని చదివించే జీవన తత్వం! కవి కలం నుంచి జాలువారిన ప్రతి అక్షరం ఒకరి కన్నీటిని తుడిస్తే, ప్రతి కవిత ఒకరి ఆలోచనను మార్చగలిగితే, ప్రతి భావం సమాజంలో మానవత్వపు పరిమళాన్ని వెదజల్లగలిగితే... అంతకంటే గొప్ప సాహిత్య ప్రయోజనం మరొకటి ఉండదు.

అక్షరాలు అందంగా ఉండటం కవిత్వం గొప్పతనం కాదు... ఆ అక్షరాల వెనుక ఉన్న ఆలోచనలు ఆచరణలోకి రావడమే కవిత్వం గొప్పతనం! కలం సమాజం కోసం కదలాలి... కవిత్వం మానవత్వం కోసం పరిమళించాలి...



కవి హృదయం లోక కల్యాణం కోసం స్పందించాలి!

అదే నిజమైన కవిత్వం... అదే కవి జన్మకు సార్థకత!

**- ఓ కోయిలా నవీన్**

## మలుపు

గుండెలో సలుపుతున్న వేదనకీ
కళ్ళలో పోటెత్తిన ఉప్పెనకీ
ములుకు గుచ్చి
గాయాన్ని రేపి నువ్వు నిశ్చింతగా ఉండగలవా?
రక్తం ఓడుతున్న స్వేదరంధ్రాలన్నీ స్రవించకుండా చేయాలంటే
ఏం చేయాలో తెలుసా?
ఇంతకీ.. ఈ జీవితం బాధ్యతనుకోవాలా?
బాకీ పడ్డాననుకోవాలా!!
ఉన్న కాసేపూ జీవించడం మానేసి బ్రతికేద్దామంటే గమ్యం చేరేదెలా!!
మొహమాటాల పర్వం దాటి దశాబ్దాలకాలమైనా మొక్కుబడి మాటల బళ్ళో జీవ పరీక్ష తప్పినట్టుంది.
నెత్తురోడుతున్న హృదయానికి నీ దోసిలి స్పర్శైనా కావాలనిపించడం అవాంఛనీయమైన విషయం కాదని
చెప్పి తీరాలనే తపన!
జీవితం రైలు పట్టాల పైకి వదిలిన బ్రతుకుబండిని సరిగ్గా మలుచుకోడానికి
నిమిషనిమిషానికీ కాదు.. క్షణక్షణం నేను నీ వైపు చూస్తూనే ఉంటా
నువ్వు కనిపించినప్పుడు నేనో, నేను ఎదురు పడ్డప్పుడు నువ్వో మనసారా చిన్న నవ్వుని చేరతీద్దాం
కొన్ని వొద్దన్నా.. వొద్దోద్దనుకున్నా ఏవీ ఆగవు
ఎప్పుడో అప్పుడు పొతే ఈ కాస్త దేహం విడిచి ప్రాణం పోవచ్చు
నాలో ఉన్న నిన్ను నీలో ఉన్న నన్ను పోగొట్టుకోలేమని మనకే ఇంకా సరిగ్గా తెలీలేదనుకుంటా!!
నా జీవం నువ్వని నే తెలుసుకున్నాను.
అందుకే ఇప్పుడు హాయిగా గుండెతుల్లోంచి పెదవిమీదకి పాకిన చిరునవ్వు కళ్ళల్లోంచి తొంగి చూస్తుంది నీ హృదయం నిండా నింపాలని.
ఇలారా.. గతించిన కాలానికి చేజార్చుకున్న క్షణాలకీ
అగరుదూపమేసి కలిసి కర్పూరలేపనం
రాద్దాం...
మనకి మనమే కొత్త మలుపునిద్దాం



**శ్రీమతి కోడే యామినీ దేవి,**
**గన్నవరం**

## ఆరాధన లీలనై..!

కోకిలా..! ఓ..కోకిలా...!!
నవోదయాల ఉషస్సుల కోసం
వేచి చూసిన నీ వైనం
కమ్మని చిగురాకుల తీపినే ఆశిస్తావు....!
చల్లని పిల్లగాలుల తన్మయత్వాన్నే కోరుతావు..!
ఎదురులేని నీ గాన కచేరీలో
మైమరిపించే శృతిలయల్ని
స్పృశింపజేస్తావు...!
కల్మషంలేని నీ రాగంలో
రంగుల ప్రపంచంలో ప్రకృతిని ముద్దాడిస్తావు...!
నీ కొరకే నేనని నా కొరకే నీవనేలా...
నన్నే... నీలో... నీ మైకంలో ముంచేస్తావు...!
ఎండమావుల నీడల్ని దరి చేరనీక ప్రకృతిలో
పచ్చదనపు జీవితాన్నే కోరుకోమంటావు...!
ఏ ఋతురాగంలో నైనా
నీ ఆగమనం, నీజత కావాలని పిచ్చిదనపు
పచ్చి నిజాల్ని ప్రేమికుల హృదయాలలో
సరాగాల్ని రాజేస్తావు...!
అందుకే....! నీ ప్రేమ మయపు జలపాతంలో ఓలలాడి...
తరించి వసంత ఋతువులో నిన్నల్లుకున్న
ఆనందంలో ఏ కాలాలు
వచ్చివెళ్ళినా నీ కాలపు ధర్మంలో
నేనో... శ్రోతనై..ఆరాధన లీలనై.. లయగా
నీలోనే నేనులా...ఉండాలని
కోకిలా...! నా మనసు భావాల నీరాజనం!!

**సాహిత్య శ్రీ,**
**డా : చిందం సునీత**
**కరీంనగర్**





# మలికిపురం సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన గెడ్డం జ్యోతి



మలికిపురం, నవంబర్ 17 ( సత్య దీపిక ఉదయం విలేకరి ) – డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా రాజోలు నియోజకవర్గం మలికిపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా గెడ్డం ఫిలిప్ రాజు సతీమణి గెడ్డం జ్యోతి నామినేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు వివరాలలోకి వెళ్ళితే గెడ్డం జ్యోతి గతంలో మలికిపురం సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి అతి తక్కువ ఓట్లతో పరాజయం పాలయ్యారు. దీనితో పాటుగా గెడ్డం జ్యోతి కుమార్తె కూడా గతంలో మలికిపురం సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేసి స్వల్ప ఓట్లతో పరాజయం పొందటం మాలికిపురం గ్రామ ప్రజలకు తెలిసిన విషయమే. ఐతే ఈసారి మలికిపురం సర్పంచ్ పదవికి పోటీపడుతున్న గెడ్డం జ్యోతి పట్ల ప్రజల్లో మెండుగానున్న సానుభూతి గెడ్డం జ్యోతికి కలిసొచ్చేటట్లుగా కనబడుతుంది. దీనితో పాటుగా గెడ్డం జ్యోతి భర్త గెడ్డం ఫిలిప్ రాజు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గా అందించిన విశేష సేవలకుగాను అన్నీ వర్గాల ప్రజల్లో మంచి గుర్తింపు ఉండటం కూడా గెడ్డం జ్యోతికి అనుకూలంగా మరే అవకాశాలు ఉన్నాయి. గ్రామ ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలు పట్ల తనకు పూర్తి అవగాహన ఉందని, ఆ సమస్యలను పరిష్కరించడానికే సర్పంచ్ పదవికి పోటీ పడుతున్నట్లు ఈ సందర్భంగా గెడ్డం జ్యోతి మాట్లాడారు.

# డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి సహకరించండి

## జిల్లా కలెక్టర్‌ను కోరిన అమలాపురం మున్సిపల్ చైర్మన్ నల్లా శ్రీధర్...



**అమలాపురం, నవంబర్ 17 ( సత్య దీపిక ఉదయం విలేకరి ) :** అమలాపురం మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన నల్లా శ్రీధర్ మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఆర్. మహేష్ కుమార్‌ను కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నూతన చైర్మన్‌కు అభినందనలు తెలిపారు. ఈ నెల 23వ తేదీన నిర్వహించనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్‌ను నల్లా శ్రీధర్ ఆహ్వానించారు. అనంతరం అమలాపురం పట్టణ అభివృద్ధి, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా పట్టణంలో దీర్ఘకాలంగా పరిష్కారం కాని డంపింగ్ యార్డ్ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపించి, అవసరమైన సహకారం అందించాలని కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించడంతో పట్టణ ప్రజల్లో సమస్య పరిష్కారంపై ఆశలు చిగురిస్తున్నాయి.

# గంటి పెదపూడి సర్పంచ్ అభ్యర్థినిగా చింతపల్లి ఝాన్సీ రాణి

## గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతా..



**పి.గన్నవరం, నవంబర్ 17 (సత్య దీపిక ఉదయం విలేకరి)** : గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థినిగా శ్రీమతి చింతపల్లి ఝాన్సీ రాణి పోటీ చేస్తున్నారు. ఆమె కీర్తిశేషులు చింతపల్లి సత్యానందం గారి పెద్ద కోడలు. డిగ్రీ వరకు విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆమె యువ అభ్యర్థినిగా ఎన్నికల బరిలో నిలిచారు. తన మామగారు చింతపల్లి సత్యానందం ఆశయాలు, సేవా వారసత్వాన్ని కొనసాగిం చాలనే సంకల్పంతో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. గ్రామంలోని సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని, గ్రామ నాయకులు, పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యుల సమన్వ యంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని ఆమె హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు తనకు విలువైన ఓటు వేసి ఆశీర్వదించి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చింతపల్లి ఝాన్సీ రాణి మీడియా ద్వారా విజ్ఞప్తి చేశారు.

# అమలాపురం రూరల్ మండలంలో నామినేషన్ల జోరు

## - 22 సర్పంచ్ స్థానాలకు 132.. 248 వార్డులకు 517 నామినేషన్లు..



**అమలాపురం, నవంబర్ 17 (సత్య దీపిక ఉదయం విలేకరి)** : అమలాపురం రూరల్ మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ మంగళవారం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. మండలంలోని 22 సర్పంచ్ స్థానాలకు 132 నామినేషన్లు, 248 వార్డు సభ్యుల స్థానాలకు 517 నామినేషన్లు దాఖలైనట్లు ఎంపీడీవో ఉండ్రు బాబ్జిరాజు తెలిపారు. గ్రామాల వారీగా పరిశీలిస్తే బండారులంకలో అత్యధికంగా 67 నామినేషన్లు (సర్పంచ్7, వార్డులు 60) దాఖలయ్యాయి. పేరూరులో 55, కామనగరువులో 53, భట్నవిల్లిలో 52, వన్నె చింతలపూడిలో 37 నామినేషన్లు నమోదయ్యాయి. మిగిలిన గ్రామాల్లో ఏ.వేమవరంలో 25, ఏ.వేమవరపాడులో 22, చిందాడగరువు 13, ఈదరపల్లి 26, గున్నేపల్లి అగ్రహారం 30, ఇందుపల్లి 14, జనుపల్లి 35, నడిపూడి 27, నల్లమిల్లి 16, పాలగుమ్మి 16, రెడ్డిపల్లి 18, రోళ్లపాలెం 19, సాకుర్రు 18, సమనస 32, సవరపాలెం 18, తాండవపల్లి 16 నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో గ్రామాల్లో ఎన్నికల సందడి మరింత పెరిగింది. అభ్యర్థుల గెలుపోటములపై గ్రామాల్లో ఆసక్తికర చర్చలు మొదలయ్యాయి.

# తాటిపాక-7 ఓఎన్‌జీసీ రిగ్ గ్యాస్ లీకేజీకి అడ్డుకట్ట

## మధ్యాహ్నం 3 గంటలకు పూర్తిగా అదుపులోకి.. మరో 48 గంటలు అప్రమత్తత..



**అమలాపురం, నవంబర్ 17 ( సత్య దీపిక ఉదయం విలేకరి ) :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం నగరం గ్రామ సమీపంలోని తాటిపాక-7 ఓఎన్‌జీసీ రిగ్ వద్ద మంగళవారం ఉదయం చోటుచేసుకున్న గ్యాస్ లీకేజీ ఘటన పూర్తిగా అదుపులోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ డా.ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకల్లా ఓఎన్‌జీసీ సాంకేతిక బృందం లీకేజీని విజయవంతంగా అరికట్టిందని వెల్లడించారు. గ్యాస్ లీకేజీ సమాచారం అందిన వెంటనే జిల్లా యంత్రాంగం అప్రమత్తమై రిగ్ చుట్టూ 500 మీటర్ల పరిధిలోని 200 నుంచి 300 కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించింది. ముందస్తు జాగ్రత్తగా 216వ జాతీయ రహదారిపై రాకపోకలు నిలిపివేసి, సమీప గ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. ఆరు అగ్నిమాపక శకటాలతో వాటర్ కర్టెన్ ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపట్టారు. ప్రస్తుతం పరిస్థితి సాధారణ స్థితికి చేరుకోవడంతో జాతీయ రహదారిపై రాకపోకలు, విద్యుత్ సరఫరాను పునరుద్ధరించినట్లు కలెక్టర్ తెలిపారు. అయినప్పటికీ ముందస్తు జాగ్రత్తగా మరో 48 గంటల పాటు మూడు ఫైర్ టెండర్లతో నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని స్పష్టం చేశారు. పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ జిల్లా యంత్రాంగం, పోలీస్, రెవెన్యూ, అగ్నిమాపక శాఖల సమన్వయంతో ప్రజలను సురక్షితంగా తరలించడం అభినందనీయమన్నారు. ఓఎన్‌జీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హేమంత్ ముల్క మాట్లాడుతూ ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం, గాయాలు, ఆస్తి నష్టం జరగలేదని తెలిపారు. సహకరించిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు, స్థానిక ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# మాస్టర్స్ అథ్లెటిక్స్ విజేతలకు ఘన సన్మానం

## వయసుతో సంబంధం లేకుండా వ్యాయామం చేస్తే విజయాలు సాధించవచ్చు: ఎమ్మెల్సీ కుడుపూడి



**అమలాపురం, నవంబర్ 17 ( సత్య దీపిక ఉదయం విలేకరి ) :** నెల్లూరులో ఇటీవల నిర్వహించిన 46వ మాస్టర్స్ అథ్లెటిక్స్ – 2026 పోటీల్లో పతకాలు సాధించిన సూర్య వాకర్స్ క్లబ్ క్రీడాకారులను మంగళవారం సాయంత్రం అమలాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా సన్మానించారు. క్లబ్ గౌరవాధ్యక్షులు, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయసుతో సంబంధం లేకుండా ప్రతిరోజూ వ్యాయామం చేస్తే క్రీడల్లో విజయాలు సాధించవచ్చని, ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. పోటీల్లో చీకురుమెల్లి కిరణ్ కుమార్, కొప్పిశెట్టి వెంకట్రావు, గాదిరాజు గంగరాజు, మొల్లేటి సత్యనారాయణ, రెడ్డి నరేంద్రకుమార్, మహబూబ్ షహీరా, మహబూబ్ షకీలా వివిధ విభాగాల్లో బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించి అమలాపురానికి గుర్తింపు తీసుకొచ్చారు. కార్యక్రమంలో ముంగర ప్రసాద్, మట్టపర్తి అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.















జాతీయ తెలుగు దినపత్రిక

సత్య దీపిక

# ఉదయం

www.satyadeepikaudayam.com

తెలంగాణ ప్రజల గొంతుక ..నిజాలు వెలుగుల్లోకి


భూ పరిపాలనకు సంబంధించిన పెండింగ్

**సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి**

- రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమాం



9లో



# సమ్మక్క సాగర్‌కు లైన్ క్లియర్ చేయండి!

**- బ్యారేజీ పూర్తి చేసేందుకు వెంటనే ఎన్ఓసీ జారీ చేయాలి**

**- ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి**

**హైదరాబాద్,సత్యదీపిక ఉదయం :**

ములుగు జిల్లా తుపాకులగూడెం వద్ద గోదావరి నదిపై బహుళ ప్రయోజనాల సమ్మక్క సాగర్ బ్యారేజీ పూర్తి చేయడానికి వెంటనే నిరభ్యంతర పత్రం జారీ చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయికి విజ్ఞప్తి చేశారు.ముఖ్యమంత్రి ,నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి రాయ్‌పూర్‌లో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను తెలియజేసి ఎన్ఓసీ జారీ చేయాలని కోరారు.

ఈ విషయంలో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. ఎన్ఓసీ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణలో నీటి అవసరాలు పెరిగే అవకాశం ఉందని ముఖ్యమంత్రి సమగ్రంగా వివరించారు. సమ్మక్క సాగర్ బ్యారేజీలో నీటిని నిల్వ చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టుకు సంబంధించిన మిగిలిన అనుమతులకూ సహకరించాలని కోరారు.తొలుత కాంతనపల్లి వద్ద ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టు వల్ల ఆ ప్రాంతంలో 11,408 ఎకరాల భూమి ముంపునకు గురయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు.తద్వారా 17 ఆదివాసీ గ్రామాల ముంపుతో పాటు భద్రత, మౌలిక సదుపాయాలపై కూడా ప్రభావం పడుతుందని గుర్తించారు.దీంతో ముంపు ప్రాంతాన్ని తగ్గించేందుకు బ్యారేజీ నిర్మాణ ప్రదేశాన్ని తుపాకులగూడెంకు మార్చారు.ప్రాజెక్టు అధ్యయనం కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కోరిన మేరకు రూ. 9.883 కోట్లను తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్‌లోనే చెల్లించింది.ఐఐటీ ఖరగ్‌పూర్ తన నివేదికను జూలై 30న ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి సమర్పించింది.తుపాకులగూడెం వద్ద చేపట్టడం వల్ల ఛత్తీస్‌గఢ్‌లో సుమారు 33 ఎకరాలు ముంపునకు గురవుతాయని ఐఐటీ ఖరగ్‌పూర్ అధ్యయనంతో తేలింది. భారీ వరదల సమయంలో కూడా ప్రభావిత ప్రాంతం వంద ఎకరాలకు మించదు.ములుగు జిల్లా తుపాకులగూడెం వద్ద సమ్మక్క సాగర్ బ్యారేజీ నిర్మాణం పూర్తయింది. బ్యారేజీ పూర్తిస్థాయి నీటిమట్టం +83 మీటర్ల వద్ద దీని నిల్వ సామర్థ్యం 6.94 టీఎంసీలు. కరువు ప్రభావిత, వెనుకబడిన, గిరిజన ప్రాంతాల



సాగు,తాగునీటి అవసరాలకు గోదావరి జలాలను వినియోగించాలనేది ఈ ప్రాజెక్టు లక్ష్యం.ఛత్తీస్‌గఢ్‌లో భూసేకరణ, పరిహారం, పునరావాసానికి అవసరమైన నిధులను నిబంధనల ప్రకారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఎన్ఓసీని త్వరగా జారీ చేయాలని కోరారు. మిగిలిన అనుమతుల ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

**ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై అధికారులకు పూర్తి అవగాహన ఉండాలి**

**- దరఖాస్తుల నమోదులో తప్పులకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**

**- అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు**

**నిర్మల్ ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :**

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో భాగంగా క్షేత్రస్థాయి అధికారులు



పూర్తి అవగాహన కలిగి ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం అందేలా దరఖాస్తుల నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి సంబంధిత క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పథకం అమలు, దరఖాస్తుల నమోదు విధానంపై సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. బీమా దరఖాస్తులను పూర్తి వివరాలతో, అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. కుటుంబ సభ్యుల పేర్లు, నామినీ వివరాలు, నామినీ వాటా, ఆధార్, రేషన్ కార్డు వివరాలు తదితర సమాచారాన్ని తప్పులు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలన్నారు. దరఖాస్తుల పరిశీలనలో నిర్లక్ష్యం వహించరాదని, ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా ధ్రువీకరించుకోవాలని ఆదేశించారు.పథకానికి సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే ఉన్నతాధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని, నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుంచి సీపీఓ గంగారెడ్డి, ఈడీఎం నదీం, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కోటి కుటుంబాలకు ఇందిరమ్మ బీమా!

**- వివిధ శాఖల బీమా పథకాలన్నీ ఒకే గొడుగు కిందకు**

**- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ**

**హైదరాబాద్,సత్యదీపిక ఉదయం :**

రాష్ట్రంలోని కోటి కుటుంబాలకు ఇందిరమ్మ బీమా అందాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో వివిధ శాఖల్లో అమలవుతున్న బీమా పథకాలను ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని సూచించారు.ఈ నెల 19న సిద్దిపేట బహిరంగ సభలో ఇందిరమ్మ బీమా దరఖాస్తుల స్వీకరణను ముఖ్యమంత్రి ప్రారంభించనున్న నేపథ్యంలో ఇందిరమ్మ బీమా, ఇందిరమ్మ చీరల పంపిణీపై జూబ్లీహిల్స్ నివాసంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.రాష్ట్రంలోని కోటి కుటుంబాలకు ఇందిరమ్మ బీమా పథకం అమలు



కావాలని, దానికి తగ్గట్టుగా ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చెప్పారు. బీమా పథకంలో భాగంగా ప్రతి కుటుంబానికి ఐదు లక్షల రూపాయల జీవిత బీమా సౌకర్యం కల్పించనున్నారు. ఈ బీమా వల్ల ఉపాధి హామీ కూలీలతో పాటు లక్షలాది మంది పేదలు లబ్ధి పొందుతారని తెలిపారు.ఇప్పటికే అమలవుతున్న వివిధ రకాల బీమా పథకాల్లో జీవిత బీమా కింద రెండు లక్షలు, ప్రమాద బీమా కింద పది లక్షల రూపాయల వరకు అందిస్తున్నట్లు సమావేశంలో అధికారులు వివరించారు.వివిధ శాఖల ద్వారా ఇప్పటికే అమలవుతున్న బీమా పథకాలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి, వారికి లభిస్తున్న ప్రమాద బీమా ప్రయోజనాలను కొనసాగించేలా చూడాలన్నారు. కొన్ని శాఖల్లో ప్రస్తుతం ఉన్న రూ. 2 లక్షల జీవిత బీమాను ఇందిరమ్మ బీమా పరిధిలోకి తీసుకువచ్చి రూ. 5 లక్షలకు పెంచాలని సూచించారు.రాష్ట్రంలో ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి బీమా భద్రత అందుకుంటున్న వారిలో ఏ ఒక్కరినీ కూడా మినహాయించడానికి వీల్లేదని తేల్చి చెప్పారు.సిద్దిపేట బహిరంగ సభలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందించాలని సమావేశంలో స్పష్టం చేశారు. పంపిణీకి వీలుగా చీరలను తక్షణమే అన్ని జిల్లాలకు తరలించాలనిసూచించారు.ఇందిరమ్మ బీమా, ఇందిరమ్మ చీరల పంపిణీపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. ఇందిరమ్మ చీరల పంపిణీలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇందిరమ్మ బీమా పథకంపై విస్తృతంగా ప్రచారం చేయాలని రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బీమా దరఖాస్తులను గ్రామస్థాయిలో అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు దీనిపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు.

# చెన్నూర్ నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి కృషి

**- నియోజకవర్గ అభివృద్ధికి 800 కోట్లతో వివిధ పనులు**

**- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**



**మంచిర్యాల ప్రతినిధి, సత్యదీపిక ఉదయం :**

చెన్నూర్ నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో గల బాలాజీ గార్డెన్స్‌లో కోటపల్లి, చెన్నూర్ మండలాలు, చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా మంజూరైన ఆసరా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, చైర్ పర్సన్ పెద్దింటి పద్మ, చెన్నూర్, కోటపల్లి మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు అజ్మత్ అలీ, నాగేశ్వర రెడ్డి, చెన్నూర్ డి.టి. సనత్, అధికారులతో కలిసి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని, కొత్త పింఛన్ల మంజూరు ప్రక్రియ చేపట్టి, నేడు చెన్నూర్ అర్బన్ పరిధిలో 509 మంది, చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలో 257 మంది, కోటపల్లి మండల పరిధిలో 457 మంది కలిపి మొత్తం 1 వేయి 223 మంది లబ్ధిదారులకు చేయూత పింఛన్లు మంజూరు చేసి, పేదలకు పింఛన్ల ద్వారా ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ఇండ్ల నిర్మాణంలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కోటపల్లి మండలంలో పలువురు లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం చేపట్టలేని పరిస్థితి ఉందని, నిజమైన నిరుపేదలకు ఇండ్ల నిర్మాణంలో సహకారం అందించేలా అధికారులు, కాంట్రాక్టర్ల సహకారంతో ఇండ్ల నిర్మాణం చేపట్టాలని తెలిపారు. నియోజకవర్గంలోని కొండ పోశమ్మ ఆలయానికి వివిధ గ్రామాల నుంచి భక్తులు, కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో వస్తుంటారని, వారి సౌకర్యార్థం ఆలయ పరిసరాలలో 2 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. మహిళలు, భక్తుల కోసం మరుగుదొడ్లు, మూత్రశాలలు, వంట చేసుకునేందుకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని, 3, 4 నెలలలో పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూర్ లోని శివాలయ అభివృద్ధికి 17 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, సంబంధిత పనులు త్వరలో వేగవంతం కానున్నాయని తెలిపారు. కొండపోశమ్మ ఆలయం, శివాలయం, జైపూర్ క్రొకడైల్ పార్క్ ప్రాంతాలను అనుసంధానం చేస్తూ చెన్నూర్ ను మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే లక్ష్యంతో పని చేస్తున్నామని తెలిపారు.నియోజకవర్గంలోని గ్రామాలు, పట్టణాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. గోదావరి పుష్కరాల అభివృద్ధికి రూ. 70 కోట్లు మంజూరయ్యాయని, హామ్ రోడ్లకు పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ. 83 కోట్లు, రోడ్లు భవనాల శాఖ ద్వారా రూ. 63 కోట్లు మంజూరయ్యాయని వివరించారు. చెన్నూర్ పట్టణంలో అమృత్ పథకం క్రింద ఇంటింటికీ త్రాగునీటి సరఫరా పనులకు 30 కోట్ల రూపాయలు, క్యాతనపల్లిలో 40 కోట్ల రూపాయలు, మందమర్రిలో 30 కోట్ల రూపాయలతో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. జోడువాగు రహదారి అభివృద్ధికి 100 కోట్ల రూపాయలతో కొత్త రహదారి మంజూరైందని, టెండర్ ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. గతంలో ప్రమాదాలకు కారణమవుతున్న రహదారిపై మరమ్మతుల కోసం 2 కోట్ల రూపాయలు కేటాయించి పనులు చేపట్టామని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో రహదారి విస్తరణకు వ్యాపారులు స్వచ్ఛందంగా సహకరించి స్థలాలు వదులుకోవడం అభినందనీయమని, వారి సహకారంతో చేపట్టిన రోడ్డు పనులను 2 నెలలలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కోటపల్లి నుంచి చెన్నూర్, మంచిర్యాల వైపు వెళ్లే ప్రజలకు సౌకర్యంగా 1.60 కోట్ల రూపాయలతో రహదారి పనులు పూర్తి చేశామని తెలిపారు. చెన్నూర్ ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, గతంలో కాకా వెంకటస్వామి, జి.వినోద్ కుమార్ ల కృషితో 850 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ ఏర్పాటైందని, ప్రస్తుతం అదనంగా 1 వేయి 250 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ పనులు ప్రారంభమయ్యాయని, వచ్చే ఏడాదిలో పూర్తి చేయాలని లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు.

మిగితా...9 లో

# చెన్నూర్ నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి కృషి

## - నియోజకవర్గ అభివృద్ధికి 800 కోట్లతో వివిధ పనులు

## - రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

**మొదటి పేజీ తరువాయి..**

రామకృష్ణాపూర్ ఓపెన్‌కాస్ట్ పరిధిలో కొత్త బొగ్గు గనిని మంజూరు చేయించామని, అటవీ అనుమతులు పూర్తయిన అనంతరం 6 నెలలలో గని ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటామని, తద్వారా స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో శిక్షణ అందించేందుకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరు చేయించామని, అవసరమైన అదనపు ఒక ఎకరం స్థలాన్ని కేటాయిస్తే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలలో మౌలిక వసతుల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, చెన్నూర్ డిగ్రీ కళాశాలలో 2 కోట్ల రూపాయలతో, ఇంటర్మీడియట్ కళాశాలలో 1.40 కోట్ల రూపాయలతో మరమ్మతులు, అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ యూనిట్ 3 బదిలీలలో పని చేస్తుందని, గతంలో డయాలసిస్ కోసం మంచిర్యాలకు వెళ్లవలసి వచ్చేదని, ప్రస్తుతం స్థానికంగానే సేవలు అందుతున్నాయని తెలిపారు. కొత్త ఆసుపత్రిలో కార్డియాలజీ యూనిట్, అత్యవసర వైద్య విభాగం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని, 100 పడకల ఆసుపత్రిలో 20 మంది వైద్యులతో వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. సోమన్‌పల్లిలో సుమారు 200 కోట్ల రూపాయలతో 2 వేల 500 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి, క్రీడలు, ఇతర సదుపాయాలతో సమీకృత పాఠశాలను నిర్మిస్తున్నామని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. చెన్నూర్ ప్రాంత ప్రజల రవాణా సౌకర్యం కోసం వచ్చే వారంలో చెన్నూరులో ఆర్ టి సి బస్ డిపో ఏర్పాటు చేయడం జరుగుతుంది, డిపో ద్వారా సుమారు 68 బస్సులు అందుబాటులోకి వస్తాయని, మారుమూల గ్రామాలకు కూడా బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. కాళేశ్వరం, దుగ్నేపల్లి, కర్రగుట్టపల్లి తదితర ప్రాంతాలకు ప్రజల అవసరాలకు అనుగుణంగా బస్సులు నడిపేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నియోజకవర్గంలో ప్రస్తుతం సుమారు 800 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ఒక్కో గ్రామానికి 20 లక్షల రూపాయల నుండి 30 లక్షల రూపాయల వరకు పనులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే 2 సంవత్సరాలలో ప్రతి గ్రామానికి అదనంగా 20 లక్షల నుంచి 25 లక్షల రూపాయల వరకు అభివృద్ధి పనులు మంజూరు చేసేలా కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో సన్నబియ్యం పథకం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, విద్యార్థులకు అల్పాహార పథకం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. త్వరలో ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల ప్రమాద బీమా కల్పించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని, మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కూడా చేపట్టనున్నారని తెలిపారు..

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి అందుబాటులో ఉన్న వివరాల ఆధారంగా చేయూత పింఛన్ల దరఖాస్తులు పునఃపరిశీలనకు వెళ్లాయని, ఆస్తులు, భూములు, విద్యుత్ వినియోగం తదితర వివరాలపై సందేహాలు ఉన్నవారిని క్షేత్రస్థాయిలో తిరిగి పరిశీలిస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా పింఛన్ అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సదరం ధ్రువపత్రాల కోసం ఎదురుచూస్తున్న దివ్యాంగుల కోసం నిరంతరం వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, 40 శాతం, అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న అర్హులకు నిబంధనల ప్రకారం పింఛన్ అందుతుందని తెలిపారు. ఎవరైనా అర్హులు శిబిరాలకు హాజరుకాకపోయినా, ధ్రువపత్రాల విషయంలో సమస్యలు ఎదుర్కొంటున్నా వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇండ్ల నిర్మాణంలో ప్రభుత్వం నిర్దేశించిన స్లాబ్ ఏరియా, ఇతర మార్గదర్శకాలను లబ్ధిదారులు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సెప్టెంబర్ 30 వరకు స్లాబ్ ఏరియా విషయంలో ఉన్న కొన్ని ఉల్లంఘనలకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని, తదుపరి నిర్మాణంలో నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని తెలిపారు. ఇండ్ల నిర్మాణ పురోగతిని జియో ట్యాగింగ్, ఫొటోల ద్వారా పర్యవేక్షిస్తున్నామని, ఉపగ్రహ చిత్రాల ఆధారంగా నిర్మాణ స్థితిని పరిశీలించే విధానం అమలులో ఉందని వివరించారు. ప్రభుత్వ నిధులు నిజమైన అర్హులకు చేరాలనే ఉద్దేశంతో పారదర్శకంగా పర్యవేక్షణ జరుగుతుందని, లబ్ధిదారులు అధికారుల సూచనలను పాటించాలని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల చేరికలు పెరిగాయని, మందమర్రి, భీమారం, జైపూర్, చెన్నూర్ మండలాలలో గణనీయమైన పురోగతి నమోదైందని తెలిపారు. విద్యార్థులకు సరిపడా గదులు, పడకలు, పరుపులు, ప్రత్యేక భోజనశాలలు ఏర్పాటు చేస్తున్నామని, మెరుగైన సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. కోటపల్లి మండలంలో వసతి సదుపాయాల మెరుగుదలకు 70 లక్షల రూపాయలు మంజూరు కాపాడి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలో పాత భవనాలలో కొనసాగుతున్న ఎస్.సి. వసతి గృహాలను ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేస్తున్నామని, జైపూర్ మండలంలో సుమారు 2 కోట్ల రూపాయలతో నూతన ఎస్.సి. వసతి గృహ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కోటపల్లి మండలంలో సుమారు 80 లక్షల రూపాయలతో 6 గదులతో కూడిన నూతన వసతి గృహ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. మందమర్రిలోని వసతి గృహాన్ని సింగరేణి సంస్థ సహకారంతో మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు.అనంతరం 78 మంది కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.

చెన్నూర్ పట్టణంలో 3 కోట్ల 30 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన వెనుకబడిన



తరగతుల బాలికల సంక్షేమ వసతి గృహాన్నిలి ప్రారంభించారు. ఈ సందర్భంగా లిరాష్ట్ర మంత్రిలి మాట్లాడుతూ సుమారు 3.30 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ వసతి గృహంలో 120 మంది విద్యార్థినులకు వసతి కల్పించేలా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బి.సి.ల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని తెలిపారు పట్టణాలు, గ్రామాలలో సి.సి. రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, వర్షాకాలంలో మురుగునీటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ బి.సి., ఎస్.సి., ఎస్.టి. వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలలో మెరుగైన వసతులు కల్పించాలని, మారుమూల ప్రాంతాలలోని విద్యార్థులకు సైతం నాణ్యమైన విద్య, మెరుగైన వసతి అందించేందుకు డిఎంఎఫ్‌టి, సిఎస్ఆర్ నిధులను వినియోగిస్తామని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించి, మంచి ఉద్యోగ అవకాశాలు పొందేలా ప్రభుత్వం అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. ముదిరాజ్ కమ్యూనిటీ భవనానికి 50 లక్షల రూపాయలు, మున్నూరు కాపు సంఘానికి 2 విడతలలో 30 లక్షల రూపాయలు, 20 లక్షల రూపాయలు, పద్మశాలి సంఘానికి 15 లక్షల రూపాయలు, విశ్వబ్రాహ్మణ సంఘానికి 30 లక్షల రూపాయలు, గౌడ సంఘానికి 30 లక్షల రూపాయలు, మైనారిటీలకు 50 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని, యాదవ సంఘ భవన నిర్మాణానికి 30 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా రంగ అభివృద్ధిలో భాగంగా జైపూర్ మండలంలో సుమారు 1.90 కోట్ల రూపాయలతో నూతన ఎస్.సి. వసతి గృహం, కోటపల్లిలో శిథిలావస్థకు చేరిన ఎస్.సి. వసతి గృహం స్థానంలో సుమారు 85 నుండి రూ.90 లక్షల రూపాయల వ్యయంతో కొత్త భవనం నిర్మించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ ఆశ్రమ పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం, పాత గదుల మరమ్మతులు, భోజనశాల, మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్మాణం కోసం 1 కోటి రూపాయలకు



పైగా ఖర్చు చేయడం జరిగిందని, భీమారం ఆశ్రమ పాఠశాలలో భోజనశాల మరమ్మతులు, నీటి నిల్వ సమస్య పరిష్కారానికి డ్రైనేజీ కాలువ నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులకు మెరుగైన భోజనం, వసతి సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం డైట్ చార్జీలను 40 శాతం, కాస్మెటిక్ చార్జీలను 200 శాతం పెంచిందని తెలిపారు. కోటపల్లి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 40 లక్షల రూపాయలతో పనులు చేపట్టామని, అదనంగా మరో 60 లక్షల రూపాయలు వెచ్చించి మిగిలిన సదుపాయాలను మెరుగుపరచడం జరుగుతుందని తెలిపారు. ప్రైవేట్ భవనాల్లో కొనసాగుతున్న వసతి గృహాలు, పాఠశాలలలో ఉన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు, సాధ్యమైనంత త్వరగా ప్రభుత్వ భవనాలలోకి మార్చేందుకు ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థుల నమోదు శాతం గణనీయంగా పెరిగిందని, మందమర్రి, భీమారం, జైపూర్ మండలాలలో 10 శాతానికి పైగా నమోదు పెరుగుదల నమోదైందని, విద్యారంగంలో జిల్లాకు వచ్చిన ప్రశంసలు, అవార్డు ఇందుకు నిదర్శనమని తెలిపారు. 10వ తరగతి పరీక్షలలో ప్రస్తుతం 98 శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నామని, 100 శాతానికి చేర్చేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు తరగతి గదులు, ఉపాధ్యాయులు, మరుగుదొడ్లు, త్రాగునీరు, విద్యుత్ తదితర సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేస్తున్నాయని, మంచిర్యాల జిల్లాను విద్యారంగంలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ హక్కుల పరిరక్షణకు

## తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టి.ఏ.జి.ఎస్.)

## 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## - ఐ.టీ.డి.ఏ పి.ఓ మంద మకరంద,ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, మాజీ ఎంపీ.బాబూరావు, మాజీ ,ఎమ్మెల్యే ఆత్రం సక్కు,చేతుల మీదుగా గోడ ప్రతుల ఆవిష్కరణ.- ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నవంబర్ 28న ఆదివాసీల భారీ ర్యాలీ, బహిరంగ సభ

**ఆసిఫాబాద్ సత్యదీపిక ఉదయం :**

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం(టి.ఏ.జి.ఎస్.) 4వ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని నవంబర్ 27, 28 తేదీల్లో నిర్వహించనున్నలి కార్యక్రమాలను జయప్రదం చేయాలని సంఘం ఆహ్వాన సంఘం నాయకులు పిలుపునిచ్చారు.ఆదివాసీల భూమి, పోడు భూముల హక్కులు, అటవీ హక్కుల పరిరక్షణ, ఆదివాసీల ఆత్మగౌరవం,ఆదివాసుల



సంస్కృతి పరిరక్షణ, రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధన కోసం ఈ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివాసీలు ఎదుర్కొంటున్న భూమి సమస్యలు, నిరుద్యోగం, విద్య, వైద్యం, ఉపాధి, గిరిజన ప్రాంతాల అభివృద్ధి తదితర సమస్యలపై మహాసభల్లో చర్చించనున్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల హక్కుల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని, అటవీ హక్కుల చట్టాలు, పీసా చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని మహాసభల ద్వారా డిమాండ్ చేయనున్నారు. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు, భాష, జీవన విధానం, సహజ వనరులను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు.నవంబర్ 27న సాంస్కృతిక కార్యక్రమాలతో మహాసభలు ప్రారంభమై, నవంబర్ 28న కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో భారీ ఆదివాసీ ర్యాలీ, భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా జిల్లాలోని ఆదివాసీ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, యువత, విద్యార్థులు, మహిళలు, ప్రజాసంఘాల నాయకులు,మేధావులు,సానుభూతి పరులు అధిక సంఖ్యలో పాల్గొని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘం నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టి.ఏ.జి.ఎస్ జిల్లా కార్యదర్శి కోరేంగ మాల శ్రీ,టి.ఏ.జి.ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్, ఏ.ఐ.ఏ.డబ్ల్యూ.యూ జిల్లా కార్యదర్శి ముంజం ఆనంద్ కుమార్, కే.వి.పి.ఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి గొడిసెలకార్తీక్,నరేష్,గుంవంతరావు తదితరులు పాల్గొన్నారు.

# భూ పరిపాలనకు సంబంధించిన పెండింగ్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

## - రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్

**మంచిర్యాల, సత్యదీపిక ఉదయం :**

రాష్ట్రంలోని భూ పరిపాలనకు సంబంధించిన పెండింగ్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్



లోకేష్ కుమార్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో భూ పరిపాలనకు సంబంధించిన వివిధ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూ పరిపాలన ప్రధాన కమిషనర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విజిలెన్స్ కేసులు, భూదాన్ భూములకు సంబంధించిన నివేదికలు, భూముల రీసర్వే పురోగతి, హైకోర్టు కేసులు, భూ భారతి పెండింగ్ దరఖాస్తులు (పాతవి, కొత్తవి), భూసేకరణ, జి.ఓ. నెం.59, 76, 118, యూ ఎల్ సి భూముల క్రమబద్ధీకరణకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులపై జిల్లాల వారీగా సమీక్ష నిర్వహించి ప్రతి అంశానికి సంబంధించిన తాజా వివరాలు, పెండింగ్ కేసుల స్థితిగతులు, పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. యు ఎల్ సి భూములు, జి.ఓ. 59, 76, 118 క్రింద పెండింగ్‌లో ఉన్న క్రమబద్ధీకరణ దరఖాస్తుల స్థితిగతులను సమీక్షించి సంబంధిత దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని తెలిపారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా పాత, కొత్త పెండింగ్ దరఖాస్తులకు సంబంధించి క్షేత్రస్థాయిలో విచారణ చేసి, రికార్డులను అనుసరించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని తెలిపారు. విజిలెన్స్, ఇంటెలిజెన్స్ విభాగాలకు సంబంధించిన కేసుల పురోగతి వేగవంతం చేయాలని, భూ పరిపాలనకు సంబంధించిన పెండింగ్ అంశాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, రికార్డులను సక్రమంగా నిర్వహించి, నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు.జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు మాట్లాడుతూ భూభారతి పెండింగ్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా అధికారుల సమన్వయంతో పరిష్కరించడం జరుగుతుందని, జి.ఓ. నం. 59, 76, 118 క్రింద ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణపై ప్రభుత్వం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, కేసుల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, సంబంధిత రికార్డులు, నివేదికలను ఎప్పటికప్పుడునవీకరించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మోతీరాం, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్‌పాండే,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ఎ.డి.శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవలో నాయకత్వమే కీలకం .. సుపరిపాలనకు నూతన విధానాలు

## - నీతి ఆయోగ్ జాతీయ వర్క్‌షాప్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :**

ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరవేయడం, పాలనలో వినూత్న



విధానాలను ప్రోత్సహించడం లక్ష్యంగా నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన తొలి జాతీయ స్థాయి 'లీడర్‌షిప్ యాస్ మిషన్' వర్క్‌షాప్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజాపాలనలో నాయకత్వ ప్రాధాన్యత, ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలు, పారదర్శకత, జవాబుదారీతనం, ఉత్తమ పరిపాలనా విధానాలపై జరిగిన చర్చల్లో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం తరఫున జిల్లా పరిపాలనా అనుభవాలు, ప్రజాసేవలో అనుసరిస్తున్న ఉత్తమ విధానాలను జాతీయ స్థాయి ప్రతినిధులతో కలెక్టర్ పంచుకున్నారు.

# బోర్డులపై ప్రభుత్వ ధరలు? దుకాణాల్లో బియ్యం కొరత!

## - బెల్లంపల్లిలో 'జై శ్రీ రామ్' బియ్యం కృత్రిమ కొరత.

## - బియ్యం దుకాణాలు, గోదాములపై ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి.- ఎంసిపిఐయు జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్

**బెల్లంపల్లి, నవంబర్ 17, సత్య దీపిక ఉదయం:**

సామాన్య ప్రజలకు తక్కువ ధరకే నాణ్యమైన సన్న బియ్యం అందించాలనే ప్రభుత్వ లక్ష్యానికి బెల్లంపల్లి పట్టణంలోని కొందరు బియ్యం వ్యాపారులు తూట్లు పొడుస్తున్నారని ఎంసిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి, అధికారుల కళ్లుగప్పి కృత్రిమ కొరత సృష్టిస్తూ వినియోగదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. మంగళవారం బెల్లంపల్లిలోని ఎంసిపిఐయు పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణంలోని పలు బియ్యం దుకాణాల యజమానులు తమ షాపుల ముందు ప్రభుత్వ నిర్ణయించిన ధరలకే బియ్యం విక్రయిస్తామంటూ పెద్దపెద్ద ధరల బోర్డులు ఏర్పాటు చేశారని తెలిపారు. అధికారులు తనిఖీలకు వచ్చిన సమయంలో ఆ బోర్డుల ముందు నిలబడి ఫొటోలకు పోజులిస్తూ నిబంధనలు పాటిస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారని పేర్కొన్నారు.అయితే సామాన్య



వినియోగదారులు బియ్యం కొనుగోలు చేసేందుకు దుకాణాలకు వెళ్లి ప్రజలు ఎక్కువగా వినియోగించే 'జై శ్రీ రామ్' (జే ఎస్ ఆర్) రకం బియ్యం అడిగితే నిల్వలు లేవంటూ వ్యాపారులు సమాధానం చెబుతున్నారని తెలిపారు. గోదాముల్లో నిల్వలు ఉన్నప్పటికీ ప్రభుత్వ నిర్ణయించిన ధరలకు విక్రయిస్తే లాభాలు తగ్గుతాయనే ఉద్దేశంతోనే కొందరు వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు.కేవలం అధికారులను మభ్యపెట్టేందుకు, ప్రజలను నమ్మించేందుకు ధరల బోర్డులు ఏర్పాటు చేసి ఆచరణలో బియ్యం అందుబాటులో లేకుండా చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ వ్యవహారంపై పౌర సరఫరాల శాఖ, విజిలెన్స్ అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు. పట్టణంలోని అన్ని బియ్యం దుకాణాలు, గోదాములపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నిల్వల వివరాలను పరిశీలించాలని, అక్రమ నిల్వలు ఉన్నట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు 'జై శ్రీ రామ్' బియ్యం ప్రజలకు నిరంతరంగా అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని బెల్లంపల్లి ప్రజల తరఫున ఎంసిపిఐయు పార్టీగా కోరుతున్నామని వెంకటేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు బెల్లంపల్లి మండల కార్యదర్శి తోగరి రాహుల్, పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్, రాజేష్, ఆకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం.. క్రమశిక్షణ ఉల్లంఘనపై కఠిన చర్యలు

## - ఐదుగురు సిబ్బంది పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్.. మరో 09 మందిపై శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు

**మంచిర్యాల,సత్యదీపిక ఉదయం :**

బెల్లంపల్లి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కొందరు పోలీస్ సిబ్బంది విధి సమయంలో బాధ్యతలను విస్మరించి, పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తూ డ్యాన్స్ చేయడంతో పోలీస్ శాఖ క్రమశిక్షణకు, ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా వ్యవహరించారు.ఈ ఘటనపై స్పందించిన రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐదుగురు సిబ్బందిని పోలీస్ కమిషనరేట్ హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేస్తూ,మరో 09 మంది సిబ్బంది పై శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సిబ్బందికి స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు. పోలీస్ శాఖలో క్రమశిక్షణతో పాటు బాధ్యతాయుతమైన విధి నిర్వహణ అత్యంత కీలకమని తెలిపారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించడం ఏమాత్రం సహించరాని విషయమని పేర్కొన్నారు. ప్రతి పోలీస్ సిబ్బంది శాఖ గౌరవ ప్రతిష్టలను కాపాడేలా వృత్తిపరమైన నిబద్ధతతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం, క్రమశిక్షణ ఉల్లంఘన లేదా పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై శాఖాపరంగా కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.